


షణ్ముఖ
RNI : APTEL / 2023 / 89152


# వెలుగు


ప్రతి వార్త వెలుగు వైపు
తెలుగు దినపత్రిక




సంపుటి : 1 సంచిక : 333 ఎడిటర్ & పబ్లిషర్ : ఓబులశెట్టి రాధాకృష్ణ దాస్ మంగళవారం 22 అక్టోబర్ 2024 పేజీలు 8 : వెల 5/- ఒంగోలు

VOLUME : 01 ISSUE : 333 EDITOR & PUBLISHER : OBULASETTY RADHAKRISHNA DASS PUBLISHED : ONGOLE thursday 13 February 2025 PAGES : 8 PRICE : 5/-






## స్థానిక సంస్థల్లో అభ్యర్థిగా

# 'నోటా'!

- నోటాతో ఎన్నిక ఉండాలని సుప్రీంకోర్టు ఆదేశాలు!
- ఈసీ అఖిలపక్షంలో ట్విస్ట్.. నోటాను వ్యతిరేకించిన కాంగ్రెస్
- పంచాయితీ ఎన్నికల్లో నోటాను ప్రవేశపెట్టాలని ఈసీ ప్రతిపాదన
- దీనికి కాంగ్రెస్ తప్ప.. మిగతా రాజకీయ పార్టీలు సానుకూలం!
- ఏకగ్రీవానికి.. బెదిరింపులు, బలప్రదర్శన చేసే అవకాశం ఉంది
- కొత్త మండలాల వివరాలను రాజకీయ పార్టీలకు ఇవ్వాలని ఈసీని కోరిన బీఆర్ఎస్

హైదరాబాద్

స్థానిక సంస్థల ఎన్నికల్లో 'నోటా' బటన్ అంశాన్ని రాష్ట్ర ఎన్నికల సంఘం సీరియస్‌గా పరిశీలిస్తోంది. ఈ మేరకు ఇవాళ గుర్తింపు పొందిన రాజకీయ పార్టీలతో సమావేశంలో ఈ అంశాన్ని చర్చించనున్నట్లు సమాచారం. దీంతో ఏకగ్రీవాలు ఉంటాయా? ఉండవా? అనే దానిపై ఇవాళ ఓ స్పష్టత వచ్చే అవకాశం ఉండనుంది. ట్రయల్ ప్రతిపాదికన పంచాయితీ ఎన్నికల్లో 'నోటా'ను నామమాత్రపు అభ్యర్థిగా ఈసీ పెట్టాలనుకుంటోంది. అభ్యర్థుల కంటే నోటాకు ఎక్కువ ఓట్లు పడితే.. ఆ స్థానంలో మళ్లీ ఎన్నిక నిర్వహించాలని భావిస్తోంది. అయితే ఇప్పటికే ఈ పద్ధతిని పలు రాష్ట్రాలు పాటిస్తున్నాయి. తాజా నిర్ణయం అమలైతే.. ఒకే ఒక్క నామినేషన్ దాఖలైన పరిస్థితుల్లో అక్కడ నోటా కూడా ఉంటుంది. అభ్యర్థికి ఓటు వేయడం ఇష్టం లేకపోతే.. ఓటర్లు నోటా బటన్ నొక్కొచ్చు. అంతే తప్ప ఏకగ్రీవాలు ఉండకూడదనే అంశంపై ఇవాళ్టి సమావేశంలో చర్చించబోతున్నారు. దీంతో రాజకీయ పార్టీల నుంచి స్పందన ఎలా ఉండనుందా? అనే ఉత్కంఠ నెలకొంది. సాధారణంగా.. పంచాయితీ ఎన్నికల్లో వార్డుమెంబర్లు, సర్పంచ్ పదవులు చాలా చోట్ల ఏకగ్రీవాలు అవుతుంటాయి. ఇవన్నీ వేలంపాట తరహాలోనే ఉంటున్నాయనే ఫిర్యాదుల నేపథ్యంలోనే.. ఇప్పుడీ ప్రతిపాదన తెరపైకి వచ్చింది. ఇక.. పంచాయతీ ఎన్నికల నిర్వహణ, ఓటర్ల తుదిజాబితా ఖరారుపై ఈసీ ఇవాళ్టి సమావేశంలో చర్చించనుంది. - మిగతా 3లో




# కోళ్ల దిగుమతులపై నిఘా!

- అప్రమత్తమైన తెలంగాణ ప్రభుత్వం
- బర్డ్ ఫ్లూ వచ్చిన కోళ్లను తాకవద్దని నిర్వాహకులకు సూచన
- సరిహద్దుల్లో చెక్ పోస్టులను ఏర్పాటు చేసి కోళ్ల దిగుమతులపై నిఘా
- ఏపీ నుంచి కోళ్లతో వస్తున్న వాహనాలను వెనక్కి తిప్పి పంపుస్తున్న అధికారులు
- రాష్ట్ర సరిహద్దుల్లో పశుసంవర్ధకశాఖ చెక్ పోస్టులు ఏర్పాటు




హైదరాబాద్:

తెలుగు రాష్ట్రాల్లో బర్డ్ ఫ్లూ కలకలం చోటుచేసుకుంది. ఈ నేపథ్యంలో తెలంగాణ ప్రభుత్వం అప్రమత్తమైంది. బర్డ్ ఫ్లూ వచ్చిన కోళ్లను తాకవద్దని నిర్వాహకులకు సూచిస్తూనే.. సరిహద్దుల్లో చెక్ పోస్టులను ఏర్పాటు చేసి కోళ్ల దిగుమతులపై నిఘా పెట్టింది. తెలుగు రాష్ట్రాల్లో బర్డ్ ఫ్లూ వణికిస్తోంది. బర్డ్ ఫ్లూ భయంతో ఇప్పటికే చికెన్ అమ్మకాలు భారీ పడిపోయాయి. ఇదే సమయంలో చికెన్ రేట్లు కూడా తగ్గిపోయాయి. మరోవైపు.. ఏపీ నుంచి కోళ్లతో వస్తున్న వాహనాలను అధికారులు వెనక్కి తిప్పి పంపుతున్నారు. రాష్ట్ర సరిహద్దుల్లో పశు సంవర్ధకశాఖ చెక్ పోస్టులు ఏర్పాటు చేసింది. రాష్ట్రవ్యాప్తంగా 24 చెక్ పోస్టులను ప్రారంభించారు. ఉమ్మడి నల్గొండ జిల్లాలో మూడు చెక్ పోస్టులను ఏర్పాటు చేయగా.. నిజామాబాద్, ఆదిలాబాద్ జిల్లా సరిహద్దుల్లో ఎనిమిది, ఖమ్మం, ములుగు, సంగారెడ్డి జిల్లాల్లో మరో 21 చెక్ - మిగతా 3లో



# మరోసారి కుల గణన సర్వే

- ఫిబ్రవరి 16 నుంచి 28వ తేదీ వరకు ఈ సర్వే నిర్వహిస్తాం
- తెలంగాణలో 3.1 శాతం మంది సర్వేలో పాల్గొన లేదు
- గతంలో నిర్వహించిన సర్వేలో పాల్గొనని వారి కోసమే ఈ సారి నిర్వహిస్తున్నాం
- డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క
- సర్వేలో పాల్గొనే వాళ్ళు టోల్ ఫ్రీ, మండల కేంద్రాలు, ఆన్లైన్ ద్వారా సర్వేలో పాల్గొనవచ్చు..
- రాబోయే అసెంబ్లీలో బిల్లు పెట్టి.. చట్టం చేస్తాం.
- అసెంబ్లీలో బిల్లు ఆమోదం తెలిపి..కేంద్రానికి పంపుతాం.

హైదరాబాద్

తెలంగాణ రాష్ట్రంలో మరోసారి కుల గణన సర్వే నిర్వహిస్తామని డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క ప్రకటించారు. ఫిబ్రవరి 16 నుంచి 28వ తేదీ వరకు ఈ సర్వే నిర్వహిస్తామని ఆయన స్పష్టం చేశారు. బుధవారం హైదరాబాద్‌లో డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క విలేకర్లతో మాట్లాడుతూ.. తెలంగాణలో 3.1 శాతం - మిగతా 3లో

## సంత్ సేవాలాల్ మహారాజ్ జయంతిని

# అధికారికంగా నిర్వహించాలి




- కేంద్రమంత్రి షెకావత్‌కు తెలంగాణ బీజేపీ ఎంపీల విజ్ఞప్తి
- కేంద్రమంత్రి షెకావత్‌ను కలిసిన ఎంపీలు డి.కె. అరుణ, రఘునందన్ రావు, విశ్వేశ్వర్ రెడ్డి
- దేశంలో 12 కోట్ల బంజారాలు ఉన్నారన్న బీజేపీ ఎంపీలు
- కేంద్రం అధికారికంగా జయంతిని నిర్వహించాలని విజ్ఞప్తి


## రాజ్యసభకు కమల్ హాసన్?

- సార్వత్రిక ఎన్నికల్లో ఇండియా కూటమికి మద్దతు ప్రకటించిన ఆయన..
- జూన్‌లో రాజ్యసభ నుంచి ఆరు సీట్లు ఖాళీ కానున్నాయి
- ఎన్నికల్లో మద్దతు ప్రకటించిన కమల్‌ను రాజ్యసభకు పంపే యోచనలో డీఎంకే అధినేత,



# అవినీతిమయ దేశాల జాబితా విడుదల!

- అవినీతిలో 96వ స్థానంలో భారత్
- అవినీతి అత్యల్పంగా ఉన్న దేశంగా తొలి స్థానంలో డెన్మార్క్
- వివిధ దేశాల్లోని నిపుణులు, వ్యాపారుల అభిప్రాయాల ఆధారంగా ప్రభుత్వంలో అవినీతి ఏ స్థాయిలో ఉందో టీఐ సంస్థ కరప్షన్ పర్సెప్షన్స్ ఇండెక్స్‌ను విడుదల
- గతశతాబ్దంలో ఎన్నడూ లేని విధంగా అనేక దేశాల్లో అవినీతి
- ఇక ఈ జాబితాలో సౌత్ సుడాన్ కేవలం 8 పాయింట్ల స్కోరుతో అత్యంత అవినీతిమయ దేశంగా సోమాలియా



# స్థానిక సంస్థల్లో అభ్యర్థిగా 'నోటా'!

-మొదటిపేజీ తరువాయి

మరోవైపు ఎన్నికల సంఘంతో పాటు ఇటు ప్రభుత్వం కూడా తెలంగాణలో పంచాయతీ ఎన్నికలపై ఫోకస్ పెంచింది. న్యాయ పరమైన చిక్కులు తలెత్తకుండా జాగ్రత్త పడుతోంది. మరో నాలుగు రోజుల్లో రిజర్వేషన్లు ఫైనల్ చేసే యోచనలో ఉంది ప్రభుత్వం.

**నోటాను వ్యతిరేకించిన కాంగ్రెస్**

స్థానిక సంస్థల ఎన్నికల కోసం రాష్ట్ర ఎన్నికల సంఘం ఇవాళ నిర్వహించిన అఖిలపక్ష సమావేశంలో ఆసక్తికర పరిణామం చోటు చేసుకుంది. పంచాయితీ ఎన్నికల్లో నోటాను ప్రవేశపెట్టాలన్న ప్రతిపాదనను అధికార కాంగ్రెస్ పార్టీ వ్యతిరేకించింది. దీంతో ఎలాంటి నిర్ణయం తీసుకోకుండానే భేటీ ముగిసింది. స్థానిక సంస్థల ఎన్నికల్లో భాగంగా.. పంచాయితీ ఎన్నికల్లో నోటాను ప్రవేశపెట్టాలని ఈసీ ప్రతిపాదన చేసింది. దీనికి కాంగ్రెస్ తప్ప.. అన్ని రాజకీయ పార్టీల దాదాపుగా సానుకూలంగానే స్పందించాయి. నోటాతో ఎన్నిక ఖర్చు ఎక్కువ అని, ఒకవేళ నోటాతో ఎన్నిక నిర్వహించినా సెకండ్ లార్జెస్ట్ పార్టీనే విజేతగా ప్రకటించాలని కాంగ్రెస్ ఈసీని కోరింది.




నోటాపై అభిప్రాయం సేకరణలో బీఆర్ఎస్ సానుకూలంగా స్పందించింది. ఏకగ్రీవానికి.. బెదిరింపులు, బలప్రదర్శన చేసే అవకాశం ఉందని ఈసీకి తెలిపింది. అలాగే.. కొత్త మండలాల వివరాలను రాజకీయ పార్టీలకు ఇవ్వాలని ఈసీని కోరింది. ఇక.. సుప్రీం కోర్టులో కేసు పెండింగ్‌లో ఉన్నందున అభిప్రాయం ఇప్పుడే చెప్పలేమని పేర్కొంది. అలాగే.. రాష్ట్ర ఎన్నికల సంఘానికి ఈ విషయంపై నిర్ణయం తీసుకునే అధికారం లేదని గుర్తు చేసింది. పంచాయతీ ఎన్నికల నిర్ణయం ప్రభుత్వమే తీసుకోవాలని స్పష్టం చేసింది.

నోటాతో ఎన్నిక ఉండాలని సుప్రీంకోర్టు ఇప్పటికే చెప్పిందని సీపీఎం గుర్తు చేసింది. అభ్యర్థి కంటే నోటాకు ఎక్కువ ఓట్లు వస్తే రీ-ఎలక్షన్ కరెక్ట్ కాదు. ఎన్నిక కండక్ట్ చేయడం అవసరం.. నోటాకు ఎక్కువ ఓట్లు అనేది తర్వాత చర్చ అని వామపక్ష పార్టీ అభిప్రాయపడింది. ఇక.. తెలంగాణ టీడీపీ తమ అభిప్రాయాన్ని రెండు మూడు రోజుల్లో చెప్తామనగా, సింగిల్ అభ్యర్థిగా అయినా నోటా ఉండాలని జనసేన పార్టీ ఈసీకి విజ్ఞప్తి చేసింది.

# కోళ్ల దిగుమతులపై నిఘా!

-మొదటిపేజీ తరువాయి

పోస్టులను ఏర్పాటు చేశారు. ఇదే సమయంలో ఇతర రాష్ట్రాల కోళ్లు, గుడ్ల వాహనాలను అడ్డుకుంటున్నారు.

ఇదిలా ఉండగా.. బర్డ్ ఫ్లూ వ్యాప్తిపై హెల్ప్ లైన్ నెంబర్ ఏర్పాటు చేశారు అధికారులు. హైదరాబాద్‌లోని పశు సంవర్ధకశాఖ డైరెక్టరేట్లో 040-23314876 నంబర్ కాల్ చేయాలని సూచించారు. కోళ్లలో అసాధారణ మరణాలు, ఏమైనా వ్యాధి లక్షణాలుంటే ఈ హెల్ప్ లైన్‌లకు సమాచారం ఇవ్వాలని జిల్లాల పశువైద్యాధికారులకు తెలిపారు. ఇక, బర్డ్ ఫ్లూ కారణంగా తెలుగు రాష్ట్రా?ల్లో పౌల్ట్రీ వ్యాపారులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. వేల సంఖ్యలో కోళ్లు మృత్యువాతపడుతున్న నేపథ్యంలో భారీ నష్టాలు వచ్చాయని ఆవేదన చెందుతున్నారు.




చెక్‌పోస్టులు ఇలా..

ఏపీ నుంచి తెలంగాణలోకి కోళ్లు రాకుండా అడ్డుకునేందుకు రాష్ట్ర సరిహద్దు అయిన కోదాడ మండలం రామాపురం క్రాస్‌రోడ్ వద్ద విజయవాడ %-% హైదరాబాద్ జాతీయ రహదారిపై చెక్ పోస్టు ఏర్పాటు చేశారు. సోమవారం రాత్రి ఏపీ వైపు నుంచి కోళ్లతో వస్తున్న డీసీఎంను వెనక్కి పంపినట్టు కోదాడ మండల పశువైద్యాధికారి మధు తెలిపారు. ఖమ్మం జిల్లా సరిహద్దుగా ఉండడంతో అధికారులు అప్రమత్తమయ్యారు. ఏపీ%-%ఖమ్మం జిల్లా సరిహద్దు ప్రాంతాల్లో చెక్‌పోస్టుల వద్ద తనిఖీలు చేస్తూ కోళ్లు దిగుమతి కాకుండా అడ్డుకుంటున్నారు. ఏపీ సరిహద్దుల్లో ఉన్న కోళ్ల పరిశ్రమల నిర్వాహకులు, పోలీసు, రెవెన్యూ, ఫారెస్ట్ తదితర శాఖల అధికారులతో బుధవారం సమావేశం నిర్వహిస్తున్నామని ఖమ్మం జిల్లా పశుసంవర్ధక శాఖ అధికారి డాక్టర్ వి.వెంకటనారాయణ, వెల్లడించారు. నిజామాబాద్ జిల్లాకు మహారాష్ట్ర సరిహద్దులో ఉన్న సాలూర, కందకుర్తిచెక్ పోస్టుల వద్ద పశుసంవర్ధక, పోలీసు శాఖలు కలిసి వాహనాలను తనిఖీ చేస్తున్నాయి. ఇతర రాష్ట్రాల నుంచి నిజామాబాద్‌లోకి కోళ్లతో పాటు ఏ జీవాలను కూడా రవాణా చేయకుండా నిరోధిస్తున్నారు.

తెలంగాణలో బర్డ్ ఫ్లూ లేదు.. చికెన్ తినొచ్చు

తెలంగాణ పశు సంవర్ధకశాఖ డైరెక్టర్ గోపి తాజాగా మాట్లాడుతూ..'తెలంగాణలో బర్డ్ ఫ్లూ కేసులు నమోదు కాలేదు. వరంగల్, ఖమ్మం జిల్లాలో కోళ్ల మృతిపై రక్త నమూనాలను ల్యాబ్స్‌కు పంపించాం. ఇతర కారణాలతో కోళు్ల మృతి చెందినట్లు తేలింది. బర్డ్ ఫ్లూపై పౌల్ట్రీ రైతులతో సమావేశాలు ఏర్పాటు చేసి అవగాహన కల్పిస్తున్నాం. కోళ్ల ఫారాల చుట్టూ బయో సెక్యూరిటీ జాగ్రత్తలు తీసుకోవాలి. కోళ్ల నుంచి మనుషులకు ఈ వైరస్ సోకే అవకాశం చాలా తక్కువ. ఈ నేపథ్యంలో చికెన్ తినడం వలన ఎలాంటి ఇబ్బంది లేదు. చికెన్, కోళ్లను ఉడికించి తినటం వలన వైరస్ బతికే ఛాన్స్ లేదు. కోళ్ల ఫారాలలో వైరస్ సోకిన కోళ్లకు దగ్గరగా పనిచేసే వారికి స్వల్పంగా దగ్గు, జలుబు వచ్చే అవకాశం ఉంది. వైరస్ వ్యాప్తి చెందకుండా తెలంగాణ సరిహద్దులో చెక్ పోస్టులు ఏర్పాటు చేశాం' అని చెప్పుకొచ్చారు.

# సమ్మర్‌లోనే లోకల్ ఎలక్షన్స్

**హైదరాబాద్ :** తెలంగాణలో స్థానిక సంస్థల కాలపరిమితి ముగిసి ఏడాది కావస్తోంది. అయినా ఎన్నికల నిర్వహణపై క్లారిటీ రాలేదు. అప్పుడు ఇప్పుడు అంటూ చెప్పడం తప్ప ఒక తేదిని మాత్రం ప్రకటించలేదు. అయితే ఎన్నికలు నిర్వహించడానికి సిద్ధంగా ఉన్నామని ఎన్నికల సంఘం స్పష్టం చేసింది. అదే సమయంలో అవసరమైన అధికారులకు శిక్షణ కూడా ఇస్తోంది. అయితే ప్రస్తుతం పదవతరగతి పరీక్షల సమయంలో ఎన్నికలు నిర్వహించడం సరికాదని రాష్ట్ర సర్పంచ్‌ల సంఘం అంటోంది. రాష్ట్ర ఎన్నికల సంఘం సంయుక్త కార్యదర్శి జయసింహ రెడ్డికి వినతి పత్రం అందజేశారు. విద్యార్థుల భవిష్యత్‌కు ప్రధానమైన పదవ తరగతి, ఇంటర్ పరీక్షల సమయంలో స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించవద్దని కోరారు.స్థానిక సంస్థల ఎన్నికల కారణంగా గ్రామీణ ప్రాంతాలలో విద్యార్థులు విద్యాభ్యాసంపై ప్రభావం పడుతుందని, దీంతో వారు ఏకాగ్రత కోల్పోయి తీవ్ర ఒత్తిడికి లోనయ్యే అవకాశం ఉన్నదని సంఘం నాయకులు పేర్కొన్నారు. పదో తరగతి, ఇంటర్ పరీక్షలు ముగిశాకే స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించాలని కోరారు. అలాగే గత ఐదేండ్లలో గ్రామపంచాయతీలలో అనేక అభివృద్ధి కార్యక్రమాలు చేసి, వాటి తాలూకు బిల్లులు అందక సర్పంచ్‌లు ఆర్థికంగా కుదేలైపోయారని అన్నారు. వెంటనే సర్పంచుల పెండింగ్ బిల్లులు చెల్లించి, ఎన్నికలు నిర్వహించాలని ఈసీని కోరుతూ వినతి పత్రం అందించారుఈ సందర్భంగా సంఘం నేతలు మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్తంగా సర్పంచ్‌లు ఆయా గ్రామాల్లో చేసిన అభివృద్ధి పనుల బిల్లులు చెల్లించకుండా వారిపై రేవంత్ సర్కార్ కక్ష సాధింపు చర్యలకు పాల్పడుతున్నదని ఆరోపించారు. అసెంబ్లీ ఎన్నికల ముందు సర్పంచులను ఆదుకుంటామని హామీ ఇచ్చిన రేవంత్ సర్కార్ ఎన్నికలయ్యాక మాట మార్చడం సరికాదన్నారు. ఖచ్చితంగా రాబోయే స్థానిక సంస్థల ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీకి ప్రజలు తగిన గుణపాఠం చెబుతారని అన్నారు. ఎన్నికలలో బీసీలకు 42 శాతం రిజర్వేషన్ కల్పించి, ఎస్సీ వర్గీకరణలో తగు న్యాయం చేసి ఎన్నికలు నిర్వహించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

ప్రయత్నాలు చేస్తున్న పార్టీలు

తెలంగాణలో స్థానిక సంస్థల ఎన్నికల వేడి మొదలైందా? రేవంత్ సర్కార్ నిర్ణయంతో విపక్షాలు మల్లగుల్లాలు పడుతున్నాయా? సీఎం రేవంత్‌రెడ్డి అసెంబ్లీ వేదికగా చేసిన ప్రకటనతో ఎలా చెయ్యాలనే ఆలోచనలో మిగతా పార్టీలు పడ్డాయా? బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు ఎలా అన్న ప్రశ్న బీఆర్ఎస్, బీజేపీలను వెంటాడుతోందా? తాము సిద్ధమేనని బీఆర్ఎస్ పైకి చెబుతోందా? దీనిపై ఇంకా నిర్ణయం వెల్లడించకుండా బీజేపీ ఎందుకు తాత్సారం చేస్తోంది?రేపో మాపో తెలంగాణలో స్థానిక సంస్థల ఎన్నికల నోటిఫికేషన్ మొదలుకానుంది. దీనికి సంబంధించి ఒకొక్కటి క్లియర్ చేస్తూ వస్తోంది రేవంత్ సర్కార్. ఇందులో భాగంగా బుధవారం కమాండ్ కంట్రోల్ సెంటర్‌లో బీసీ డెడకేటెడ్ కమిషన్ రిపోర్టుపై ఉన్నతాధికారులతో చర్చించనున్నారు సీఎం రేవంత్ రెడ్డి. పంచాయితీ ఎన్నికల్లో బీసీ రిజర్వేషన్లు, ఎన్నికల ఏర్పాట్లపై చర్చించనున్నారు. దీని తర్వాత సర్పంచ్, ఎంపీటీపీ, జెడ్పీటీసీలు ఎన్ని విడతలుగా ఎన్నికలు నిర్వహించాలనే దానిపై ప్రభుత్వం ఓ అంచనాకు రానుంది.ఇక రాజకీయాల విషయానికొద్దాం. స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు 42శాతం రిజర్వేషన్లు ఇవ్వాలనే పట్టుదలతో ఉన్నారు సీఎం రేవంత్‌రెడ్డి. కులగణన సర్వే అసెంబ్లీ చర్చ సందర్భంగా ఈ విషయాన్ని ప్రస్తావించారు. చట్టపరంగా బీసీలకు రిజర్వేషన్లు ఇవ్వడం సాధ్యం కాకుంటే పార్టీ పరంగా ఎన్నికల్లో 42 శాతం అమలు చేస్తామని కుండబద్దలు కొట్టేశారు. బీసీ డెడికేటెడ్ కమిషన్ సిఫార్సుల ప్రకారం స్థానిక సంస్థల్లో బీసీలకు 22 నుంచి 23 శాతం రిజర్వేషన్లు చట్టబద్దంగా వస్తాయి. మిగతా 20శాతం సీట్లను పార్టీ పరంగా కేటాయించాలనే నిర్ణయానికి ముఖ్యమంత్రి ఉన్నట్లు అధికార పార్టీల్లో చర్చ జరుగుతోంది.అధికార పార్టీ ఈ విధంగా చేస్తే.. మిగతా పార్టీలు కాంగ్రెస్ దారిలో నడవాల్సిన పరిస్థితి ఏర్పడింది. డెడికేటెడ్ సిఫార్సుల ప్రకారం ఎంపీటీసీ, జెడ్పీటీసీ సీట్లకు 22 శాతం రిజర్వేషన్లు అధికారంగా అమలు చేస్తూనే మిగతా 20శాతం బీసీలకు టికెట్లు ఇవ్వాలని భావిస్తోంది. ఎంపీపీలు, జెడ్పీ ఛైర్మన్ ఎంపికలో దామాషా పాటించాలని నిర్ణయానికి వచ్చినట్టు పార్టీ వర్గాల మాట.స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ 42 శాతం కేటాయిస్తే.. మిగతా పార్టీలపై ఒత్తిడి పెరగడం ఖాయం. దీనిపై ఇటు బీఆర్ఎస్, బీజేపీలో తేల్చుకోలేక పోతున్నాయి. ఇటీవల ఆయా పార్టీ సమావేశాల్లో దీనిపై చర్చ జరిగినట్టు తెలుస్తోంది. బీజేపీతోపాటు బీఆర్ఎస్ కూడా దీనిపై మల్లగుల్లాలు పడుతోంది. దీనిపై గతంలో కేటీఆర్ ఓ మాట ప్రస్తావించారు. కాంగ్రెస్ పార్టీ మాదిరిగా తాము కూడా 42 శాతం కేటాయిస్తామని చెప్పేశారు. కానీ.. పార్టీలో పరిస్థితులు ఆ స్థాయిలో లేవని అంటున్నారు. అధికారం పోయిన తర్వాత కేడర్ చెల్లాచెదురైంది. కేడర్ బలహీనం కావడంతో క్షేత్రస్థాయిలోకి వెళ్ల లేని పరిస్థితి కారు పార్టీ నేతలది. ఇక బీజేపీ విషయానికొద్దాం.బీసీలకు 42శాతం రిజర్వేషన్లపై సైలెంట్ అయిపోయింది. సిటీ, పట్టణాల్లో ఆ పార్టీ కొంత కేడర్ ఉంది. రూరల్లో మరింత వీక్‌గా కనిపిస్తోంది. ఇటీవల భర్తీ చేసిన పార్టీ మండల అధ్యక్ష పదవులు బీసీలకు 50 శాతం కేటాయించామని బయటకు చెబుతోంది. ఈ విషయంలో ఏ విధంగా ముందుకు వెళ్లాలో తెలియని సందిగ్ధంలో ఆ పార్టీ పడినట్టు తెలుస్తోంది.

## సంత్ సేవాలాల్ మహారాజ్ జయంతిని అధికారికంగా నిర్వహించాలి



దేశవ్యాప్తంగా 12 కోట్ల బంజారాలు ఉన్నారని, బంజారాల ఆరాధ్య దైవమైన సంత్ సేవాలాల్ మహారాజ్ జయంతిని అధికారికంగా నిర్వహించాలని తెలంగాణ భారతీయ జనతా పార్టీ ఎంపీలు డి.కె. అరుణ, రఘునందన్ రావు, కొండా విశ్వేశ్వర్ రెడ్డి కేంద్రమంత్రి గజేంద్ర సింగ్ షెకావత్‌కు విజ్ఞప్తి చేశారు. అనంతరం వారు మీడియాతో మాట్లాడుతూ, సంత్ సేవాలాల్ జయంతిని దేశవ్యాప్తంగా అధికారికంగా నిర్వహించాలన్నారు.

అవసరమైతే ఈ అంశాన్ని ప్రధానమంత్రి నరేంద్రమోదీ, కేంద్ర హెూంశాఖ మంత్రి అమిత్ షా దృష్టికి తీసుకువెళతామన్నారు. కొన్ని రాష్ట్రాల్లో సేవాలాల్ జయంతిని అధికారికంగా నిర్వహిస్తున్న విషయాన్ని గుర్తుచేశారు. కేంద్ర ప్రభుత్వం దేశవ్యాప్తంగా అధికారికంగా జయంతిని నిర్వహించాలని కోరారు. ఈ నెల 15న సంత్ సేవాలాల్ జయంతి ఉందని, ఈ లోపు వీలుకాకపోతే వచ్చే ఏడాదికైనా అధికారికంగా నిర్వహించేలా చూడాలని కోరారు.

## మరోసారి కుల గణన సర్వే



-మొదటిపేజీ తరువాయి

మంది సర్వేలో పాల్గొన లేదని చెప్పారు.

గతంలో నిర్వహించిన సర్వేలో పాల్గొనని వారి కోసమే ఈ సారి నిర్వహిస్తున్నట్లు ఆయన పేర్కొన్నారు. అలాగే కుల గణన సర్వే కోసం టోల్ ఫ్రీ నెంబర్ ఏర్పాటు చేస్తామని చెప్పారు. ఇక కొందరు ఉద్దేశపూర్వకంగా ఈ సర్వేలో వివరాలు వెల్లడించ లేదని మల్లు భట్టి విక్రమార్క వివరించారు. తెలంగాణ రాష్ట్రవ్యాప్తంగా ఇటీవల రేవంత్ రెడ్డి ప్రభుత్వం కుల గణన సర్వే నిర్వహించింది. ఈ సర్వేలో రాష్ట్రంలో బీసీల శాతం స్వల్పంగా తగ్గినట్లు నివేదిక స్పష్టం చేసింది. ఈ నేపథ్యంలో 2014లో నాటి టీఆర్ఎస్ ప్రభుత్వం నిర్వహించిన సమగ్ర సర్వేలో 51 శాతానికి పైగా బీసీలు ఉన్నారని ఆ పార్టీ కార్య నిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్ వెల్లడించారు. కాంగ్రెస్ పార్టీ ప్రస్తుతం జరిపిన సర్వేలో బీసీల శాతం దాదాపు 5 శాతానికిపైగా తగ్గడంపై ఆయన సందేహం వ్యక్తం చేశారు.

సర్వేలో పాల్గొనే వాళ్ళు టోల్ ఫ్రీ, మండల కేంద్రాలు, ఆన్లైన్ ద్వారా సర్వేలో పాల్గొనవచ్చు..కేసీఆర్ కేటీఆర్ లాంటి వాళ్లకు మరో అవకాశం ఇస్తున్నాం. రాష్ట్ర జనాభాలో వీళ్ళు చేరాలని విజ్ఞప్తి చేస్తున్నాం. మార్చి మొదటి వారంలో కేబినెట్ ఆమోదం తెలుపుతాం. ఎన్నికల వాగ్దానం మేరకు బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు అమలు చేస్తాం. రాబోయే అసెంబ్లీలో బిల్లు పెట్టి.. చట్టం చేస్తాం.

అసెంబ్లీలో బిల్లు ఆమోదం తెలిపి..కేంద్రానికి పంపుతాం. త్వరలోనే తెలంగాణ నుంచి బృందంగా వెళ్లి ప్రధాన మంత్రి, కేంద్ర మంత్రులు, పార్లమెంట్ పెద్దలను కలుస్తాం. కేంద్రం వద్దకు వెళ్లినప్పుడు కలిసివచ్చే రాజకీయ పార్టీలను తీసుకెళ్తాం. దశాబ్దాల బీసీ కల త్వరలోనే నెరవేర్చబోతున్నాం. ఓబీసీల లక్ష్యాలను సాధించడానికి సహకరించిన వారికి ధన్యవాదాలు. బీసీ రిజర్వేషన్లు ప్రకటన తర్వాతే పంచాయతీ ఎన్నికలు ఉంటాయి. బీసీ రిజర్వేషన్లు కల్పించడానికి కేంద్రం చట్టబద్ధత కల్పిస్తుందని ఆశిస్తున్నాం. మా పార్టీ ఎంపీలే కాదు...అన్ని పార్టీల ఎంపీలను కలుపుకోని వెళ్తాం.' అని భట్టి విక్రమార్క వ్యాఖ్యానించారు. ఈ నేపథ్యంలో కులగణన సర్వే మళ్లీ నిర్వహించాలని ప్రభుత్వాన్ని ఆయన డిమాండ్ చేసిన సంగతి తెలిసిందే. మరోవైపు కుల గణన సర్వే మళ్లీ నిర్వహించాలంటూ కేటీఆర్ డిమాండ్‌పై రేవంత్ కేబినెట్‌లోని పలువురు మంత్రులు మండిపడ్డారు. ఆ క్రమంలో కొండ సురేఖ సైతం కేటీఆర్‌కు కాస్తా ఘాటుగా కౌంటర్ ఇచ్చారు. కుల గణన సర్వే మళ్లీ నిర్వహించాలంటే.. మీతోపాటు మీ ఫ్యామిలీ దరఖాస్తు చేసుకోవాలని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్‌కు కొండా సురేఖ కౌంటర్ ఇచ్చిన సంగతి తెలిసిందే.

దేశంలో కుల గణన జరగాలని లోక్ సభలో ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ ఆకాంక్షించారు. ఈ నేపథ్యంలో తాము అధికారంలోకి వస్తే.. తెలంగాణలో కుల గణన సర్వే నిర్వహిస్తామని ఆ పార్టీ హామీ ఇచ్చింది. దీంతో తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల్లో ఓటరు ఆ పార్టీకి పట్టం కట్టాడు. దాంతో రేవంత్ రెడ్డి సారథ్యంలోని కాంగ్రెస్ పార్టీ కుల గణన సర్వే నిర్వహించింది. ఈ సర్వేపై ప్రతిపక్షాలు విమర్శలు గుప్పించాయి. ఈ నేపథ్యంలో మరోసారి కుల గణన సర్వే నిర్వహించాలని రేవంత్ సర్కార్ నిర్ణయించింది.

## హెూంగార్డులకు జీతాలేవి.. రేవంత్ ప్రభుత్వంపై హరీష్‌రావు ఫైర్




హైదరాబాద్: కాంగ్రెస్ ప్రభుత్వం, ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డిపై మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే తన్నీరు హరీష్‌రావు తీవ్ర విమర్శలు గుప్పించారు. సామాజిక మాధ్యమం ఎక్స్‌లో హరీష్‌రావు షాకింగ్ కామెంట్స్ చేశారు. హెూం గార్డులకు జీతాలు చెల్లించక పోవడం పట్ల రేవంత్ ప్రభుత్వంపై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. తెలంగాణ వ్యాప్తంగా 16వేలకు పైగా ఉన్న హెూంగార్డులకు 12 రోజులు గడుస్తున్నా జీతాలు చెల్లించకపోవడం సిగ్గుచేటని అన్నారు. చిన్న జీతాలపైనే ఆధారపడి జీవిస్తున్న హెూంగార్డులు చేతిలో చిల్లిగవ్వలేక చాలా ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. ఇంటి అద్దెలు, పిల్లల స్కూల్ ఫీజులు, రోజువారీ ఖర్చుల కోసం అప్పులు చేయాల్సిన దుస్థితి నెలకొందని అన్నారు. ఈఎంఐలు చెల్లించకపోవడం వల్ల బ్యాంకు అధికారులు ఫోన్లు చేసి నిలదీస్తున్న పరిస్థితి ఉందని వాపోయారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన నాటి నుంచి ప్రతి నెలా ఇదే తీరు కొనసాగుతున్నా పట్టించుకునే వారే లేకుండా పోయారని ధ్వజమెత్తారు. మాటలు కోటలు దాటితే, చేతలు గడప దాటని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి వీరికి ఏం సమాధానం చెబుతారని ప్రశ్నించారు. పథకాల్లో కోతలు, జీతాలు చెల్లించకుండా ఉద్యోగులకు వాతలు పెడుతున్నారని విమర్శించారు. ఇది ప్రజా పాలన కాదు, ప్రజా వ్యతిరేక పాలన అని ఆక్షేపించారు. హెూంగార్డులకు వేతనాలు తక్షణం చెల్లించాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని హరీష్‌రావు డిమాండ్ చేశారు.

## కన్నుల పండుగగా

# సింగాపురం శ్రీనివాస కళ్యాణం







- పాల్గొన్న హుజురాబాద్ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జి వొడితల ప్రణవ్
- హుజురాబాద్ నియోజకవర్గంలోని ప్రజలు సుభిక్షంగా ఉండాలని కోరిక

**షణ్ముఖ వెలుగు హుజురాబాద్ రూరల్ ప్రతినిధి ఫిబ్రవరి 12** హుజురాబాద్ నియోజకవర్గంలోని ప్రజలకు మంచి పంటలు పండాలని, ప్రజలందరూ సుఖసంతోషాలతో, ఆయురా - రోగ్యాలతో ఉండాలని ఆ భగవంతున్ని కోరుకుంటున్నట్లు హుజురాబాద్ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జి వొడితల ప్రణవ్ అన్నారు. హుజురాబాద్ మండలం సింగాపురంలోని శ్రీ పద్మాగోదా సమేత వెంకటేశ్వర స్వామి ఆలయంలో జరుగుతున్న బ్రహ్మోత్సవాల్లో భాగంగా చివరి రోజైన బుధవారం రోజున స్వామివారి కల్యాణోత్సవం నిర్వహించారు. ఈ కళ్యాణానికి భారీ సంఖ్యలో భక్తులు హాజరయ్యారు. భక్తుల గోవింద నామస్మరణలు,వేద పండితుల మంత్ర ఘోషణల మధ్య కల్యాణ మహోత్సవాన్ని అద్భుతంగా నిర్వహించారు.అనంతరం వేద పండితుల మంత్ర పఠనం,వ్యాఖ్యానం భక్తులను ఆకట్టుకుంది. కల్యాణోత్సవాన్ని పురస్కరించుకుని, ఉత్సవ విగ్రహాలకు, స్వామివారి, అమ్మవారి మూల విరాట్టు విగ్రహాలకు ప్రత్యేక అలంకరణలు చేశారు. దేవాలయాన్ని పూల మాలలతో సర్వాంగ సుందరంగా తీర్చి దిద్దారు. వివాహ ఘట్టాలను ,మాంగళ్య ధారణ వంటి ఘట్టాలను వివరిస్తూ,ఆద్యంతం ఆకట్టుకునే విధంగా కల్యాణాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వొడితల కుటుంబ సభ్యులు,గ్రామ ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# జాతీయ ఆరోగ్య కార్యక్రమాల లక్ష్యాలు పూర్తి చేయాలి







**షణ్ముఖ వెలుగు ఎల్లారెడ్డి పేట మండల ఫిబ్రవరి 12:** ఎల్లారెడ్డి పేట మండల కేంద్రంలోని సామాజిక ఆసుపత్రిని జిల్లా వైద్యాధికారి ని డా. రజిత సందర్శించారు. ఆసుపత్రి లో రోగులకు అందుతున్న వైద్యులను అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఆసుపత్రిలోని రికార్డులను పరిశీలించారు. ఈ సందర్భంగా అసుపత్రి వైద్యులు,అరోగ్య కార్యకర్తలతో సమావేశం అయ్యారు. ఈ సందర్భంగా డి ఏం అండ్ హెచ్ ఓ రజిత అన్నిరకాల జాతీయ ఆరోగ్య కార్యక్రమాల పై ఆసుపత్రి సిబ్బందితో రివ్యూ నిర్వహించినారు.ఎన్ సిడి , అభాకార్డ్ క్రియేషన్, పెర్ఫార్మెన్స్ తక్కువగా ఉన్న సెంటర్స్ సిబ్బందిని రివ్యూ చేసి నిర్దేశించిన లక్ష్యాలను పూర్తి చేయాలని ఆదేశించారు. అన్ని జాతీయ కార్యక్రమాల లక్ష్యాలను పూర్తి చేయాలని సిబ్బందిని ఆదేశించారు. ఈ కార్యక్రమములో డి డీ ఓ డా.వేణు గోపాల్ రెడ్డి, మెడికల్ ఆఫీసర్ డా.సారియా అంజుమ్, పి హెచ్ ఎన్ రజని, సూపర్ వైజర్ లు, ఎం ఎల్ హెచ్ పి లు, ఎఎన్ఎం లు, సిబ్బంది పాల్గొన్నారు.

### మట్టూరి సీతారత్నం కు నివాళులర్పించిన తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ శాఖామంత్రి తుమ్మల నాగేశ్వరరావు



**షణ్ముఖ వెలుగు కోదాడ ప్రతినిధి ఫిబ్రవరి 12:** కల్లూరు మండలం లింగాల గ్రామానికి చెందిన మాజీ సర్పంచ్ మట్టూరి భద్రయ్య ఇటీవల అనారోగ్యంతో మృతి చెందారు, దీనితో ఆయన సతీమణి సీతారత్నం కూడా ఆకస్మికంగా మరణించడంతో తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ,సహకార, మార్కెటింగ్ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు లింగాల లోని వారి కుటుంబానికి వెళ్లి మట్టూరి భద్రయ్య, సీతారత్నం లకు పుష్పాంజలి ఘటించి, వారి కుటుంబానికి మనోధైర్యం కల్పించి, ఓదార్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ నాయకులు పసుమర్తి చందర్ రావు,పొట్రూ సత్యం, దిరిశాల నరసింహారావు పసుమర్తి మోహన్ రావు, చెన్నూరు గోపాలరావు, టేకులపల్లి రవి, లింగాల కాంగ్రెస్ నాయకులు దేవరపల్లి వెంకటేశ్వరరావు, మట్టూరు జనార్ధన్, ఏనుగు సత్యంబాబు తదితరులు పాల్గొన్నారు

## గొల్లపల్లి అంబేద్కర్ నగర్ లో

# ఆర్టిసి రెక్వెస్ట్ స్టాప్ ప్రారంభం






**షణ్ముఖ వెలుగు ఎల్లారెడ్డి పేట ప్రతినిధి ఫిబ్రవరి 12:** ఎల్లారెడ్డి పేట మండలంలోని గొల్లపల్లి అంబేద్కర్ చైతన్య యూత్ సహకారంతో సిరిసిల్ల-కామారెడ్డి ప్రధాన రహదారి లోని రాచర్ల గొల్లపల్లి అంబేద్కర్ నగర్ కిష్టం పల్లి గ్రామానికి వెళ్లే కూడలి వద్ద ఆర్ టీ సి రిక్వెస్ట్ స్టాప్ ను గ్రామ అంబేద్కర్ యూత్ నాయకులు ప్రారంభించారు. గ్రామ అంబేద్కర్ నగర్ కిష్టంపల్లి ,రాచర్ల జూనియర్ కళాశాల విద్యార్థులు, ప్రయాణికులు కిలో మీటర్ మేర నడిచి వెళ్ళాల్సిన పరిస్థితితో ఇబ్బంది పడుతున్నారని గుర్తించిన గ్రామ అంబేద్కర్ చైతన్య యూత్ సభ్యులు కరీంనగర్ ఆర్టిసి1 డిపో ,రాజన్న సిరిసిల్ల ఆర్టిసి డిపో కామారెడ్డి ఆర్టి సి డిపో మేనేజర్ లను కలిసి రిక్వెస్ట్ స్టాప్ ఏర్పాటు చేయాలని వినతిపత్రాన్ని అందజేశారు . వారి వినతి పత్రంనకు ఆయా డిపోల మేనేజర్లు ఇవ్వగానే రెక్వెస్టాప్ ఏర్పాటు కు అంగీకరించారు. ఆర్టిసి డిపోల మేనేజర్లు ఇచ్చిన అనుమతితో గొల్లపల్లి అంబేద్కర్ నగర్ లో ఆర్ టి సి రేక్వెస్ట్ స్టాప్ ను అంబేద్కర్ చైతన్య యూత్ ప్రెసిడెంట్ అందె బాబు మరియు వైస్ ప్రెసిడెంట్ అందె ప్రవీణ్ లు ప్రారంభించారు

## మీ సేవా కేంద్రాల్లో ఆకస్మికంగా

# తనిఖీలు చేసిన ఈడియం ఎండి గఫార్







**షణ్ముఖ వెలుగు కోదాడ ప్రతినిధి ఫిబ్రవరి 12:** సూర్యాపేట జిల్లాలోని నాగారం, జాజి రెడ్డిగూడెం (అర్వపల్లి), తిరుమలగిరి, తుంగతుర్తి మండల కేంద్రాల్లోని మీ సేవా కేంద్రాలను ఈడిఎం గఫార్ ఆకస్మికంగా సందర్శించి పరిశీలించారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన నూతన రేషన్ కార్డుల్లో భాగంగా తనిఖీలు నిర్వహిస్తున్నామని ఆయన అన్నారు. ఈ సందర్భంగా ఆయన విలేకరులతో మాట్లాడుతూ నూతన రేషన్ కార్డులో భాగంగా ప్రజా పాలన గ్రామ సభలు రాష్ట్ర ప్రభుత్వం నూతన రేషన్ కార్డులను కుటుంబ సభ్యుల చేరిక ల దరఖాస్తులను స్వీకరించిందని ఇంకా తమ పేర్లను నమోదు చేసుకొని వారు , ప్రస్తుతం రేషన్ కార్డు లేని వారు తమ కుటుంబీకుల పేర్లను నమోదు చేసుకోవడం వంటి మీ సేవా లో దరఖాస్తు చేసుకోవచ్చని సూచించారు. ఈ దరఖాస్తు చేసుకునేవారు ప్రజా పాలన గ్రామ సభలో దరఖాస్తు చేసుకోని వారు మాత్రమే చేసుకోవాలన్నారు. సూచనలను సలహాలను అందజేశారు. ప్రభుత్వం నిర్ణయించిన ధరను మాత్రమే దరఖాస్తుదారుల నుండి మీ సేవా వారు తీసుకోవాలన్నారు. తప్పని సరిగా మీ సేవా కేంద్రంలో ప్రజలకు ఎక్కడ ఇబ్బంది కలిగే విధంగా ఉండకూడదని అన్నారు. ఏ విధమైన ఫిర్యాదులు వచ్చినా కఠిన చర్యలు తీసుకుంటామని సూచించారు. మీ సేవా ఓనర్స్ సత్యనారాయణ మల్లికార్జున్ సైదులు వెంకన్న సాయి జ్యోతి గ్రామస్థులు ఉన్నారు

### శ్రీ లక్ష్మీ నరసింహ స్వామి వారి జాతర మహోత్సవంలో పాల్గొన్న ప్రభుత్వ విప్





**షణ్ముఖ వెలుగు మేడిపల్లి మండలం ప్రతినిధి ఫిబ్రవరి 12:** జగిత్యాల జిల్లా వేములవాడ నియోజకవర్గ భీమారం మండలం ఓడ్యాడ్ గ్రామంలో సింగరాయ శ్రీ లక్ష్మీ నరసింహ స్వామి జాతర మహోత్సవంలో ప్రభుత్వ విప్ వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ పాల్గొన్నారు. స్వామి వారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు.. అనంతరం ఆలయ కమిటీ సభ్యులు, అర్చకులు ప్రభుత్వ విప్ ను అని ఘనంగా సన్మానించారు.

### పద్మశాలి కులస్థుల ఇండ్ల స్థలాలు కబ్జాలపై కదిలిన రెవెన్యూ యంత్రాంగం ..

- కమలా పూర్ రెవెన్యూ అధికారులకు కలెక్టర్ ఆదేశం
- పద్మశాలి బీసీ కాలనీలో సర్వే
- బాధితుల నుండి వివరాలు సేకరణ



**షణ్ముఖ వెలుగు కమలా పూర్ మండల ప్రతినిధి ఫిబ్రవరి 12:** హనుమకొండ జిల్లా కమలా పూర్ మండల కేంద్రంలోని బీసీ కాలని పద్మశాలి కులస్థుల గోడు విన్న కలెక్టర్ ప్రావీణ్య కమలా పూర్ రెవెన్యూ అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. బీసీ కాలనీ పద్మశాలి కులస్థులకు చెందిన ఇండ్ల స్థలాల్లో కబ్జాల పై సీరియస్ గా ఉన్న ఆమె పూర్తి స్థాయి సర్వే చేసి నివేదిక పంపాలని ఆదేశించారు. దీంతో ఇవాళ స్థానిక ఆర్ఐ సమ్మయ్య తో పాటు సిబ్బంది బీసీ కాలనీలో కలియ తిరిగి బాధిత కుటుంబాల నుండి వివరాలు తెలుసుకున్నారు. కబ్జాకు ఎన్ని ఫ్లాట్లు గురయ్యాయి, కబ్జా చేస్తున్న వారు ఎవరు అని బాధిత కుటుంబాల నుండి వివరాలు తెలుసుకొని పేర్లు నమోదు చేసుకున్న రెవెన్యూ సిబ్బంది పూర్తిస్థాయి నివేదికను కలెక్టర్ కు అందజేయనున్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపిటిసి మార్గం బిక్షపతి, కుల సంఘం నాయకులు పత్తిపాక మురళి, గౌరీదేవి పాల్గొన్నారు.

### ఉప్పల్ ఎమ్మెల్యే కుటుంబాన్ని పరామర్శించిన మాజీ మంత్రి ఎమ్మెల్యే





**షణ్ముఖ వెలుగు కాప్రా సర్కిల్ ప్రతినిధి 12:** ఈరోజు ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి గారి సోదరుడు వెంకటరెడ్డి సతీమణి బండారి పద్మ గత కొన్ని రోజుల క్రితం కాలం చేయడంతో సైనిక్ పురి లోని వారి నివాసంలో ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి మరియు సోదరుడు వెంకట్ రెడ్డి కుటుంబ సభ్యులని పరామర్శించిన మాజీ మంత్రి వేముల ప్రశాంత్ రెడ్డి, ముషీరాబాద్ ఎమ్మెల్యే ముఠా గోపాల్ ఈ కార్యక్రమంలో భారాస యువ నాయకులు జయ సింహా లతో కలిసి వారికి తమ ప్రగాఢ సానుభూతి తెలియజేసారు.

## కరీంనగర్ గాయత్రి నగర్ రోడ్డు నెంబర్ 4 లో అక్రమ నిర్మాణాలు జరుగుతున్నా పట్టించుకోని మున్సిపల్ అధికారులు





**షణ్ముఖ వెలుగు స్టేట్ బ్యూరో రాము అల్లాడి హైదరాబాదు ఫిబ్రవరి 12:** కరీంనగర్ నగర పాలక సంస్థ పరిధిలోని 31 వ డివిజన్ పరిధి గాయత్రీ నగర్ రోడ్ నెంబర్ 4 లో సర్వే నెంబర్ 551 మరియు 552లో యాంసాని శ్రీనివాస్ అనే వ్యక్తి నిర్మాణ అనుమతి లేకుండానే అక్రమంగా షెడ్ ల నిర్మాణాలు చేపడుతున్నాడని 50 ఫీట్లు ప్రధాన రహదారిని ఆనుకుని ఎలాంటి సెట్ బ్యాక్ లేకుండా ప్రహరీ గోడ నిర్మాణం తో పాటు వ్యాపార వాణిజ్య సముదాయాన్ని నిర్మిస్తున్నారని యాంసాని శ్రీనివాస్ కు సంబంధించిన రిజిస్ట్రేషన్ అయిన డాక్యుమెంట్ కంటే ఎక్కువగా రోడ్డు ను ఆక్రమించి నిర్మాణాలు చేపడుతున్నారని అనుమతి లేకుండా చేపడుతున్న నిర్మాణాలను తక్షణమే కూల్చివేయాలని మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ ను ఆల్ ఇండియా ఫార్వర్డ్ బ్లాక్ కరీంనగర్ జిల్లా ప్రధాన కార్యదర్శి బండారి శేఖర్ కోరారు . యాంసాని శ్రీనివాస్ తన డాక్యుమెంట్లు కంటే ఎక్కువ భూమిని రోడ్డు ను ఆక్రమించి నిర్మాణాలు చేపడుతున్న అంశంలో డాక్యుమెంట్లను పరిశీలించి అతనిపై చట్ట రీత్యా చర్యలకు సిఫారసు చేయాలని మున్సిపల్ కమిషనర్ కు విజ్ఞప్తి చేశారు ఈ అక్రమ కట్టడ నిర్మాణాలను కూల్చి వేయాలని మనవి చేశారు

## 1000 ఎకరాలు... 20 వేల కోట్లు..

**హైదరాబాద్ :** హైదరాబాద్ నగరం, శివారు ప్రాంతాల్లోని ప్లాట్లను విక్రయించేందుకు హెచ్ఎండియే మరోసారి సిద్ధమవుతోంది. గత బీఆర్ఎస్ ప్రభుత్వ హయంలో కోకాపేట, మోకిలా, తొర్రూర్, బహదూర్‌పల్లి తదితర ప్రాంతాల్లో హెచ్ఎండీఏ భూములను ఆన్‌లైన్‌లో వేలం వేసింది. కోకారపేటలో రికార్డు స్థాయిలో ఎకరం రూ.100 కోట్లు ధర పలికింది. అయితే అప్పట్లో తొర్రూర్‌లో 117 ఎకరాల్లో 1000 ప్లాట్లతో హెచ్ఎండీఏ వెంచర్ వేసింది. అందులోని కొన్ని పాట్లు అమ్ముడుపోయాయి. బహదూర్‌పల్లిలో 40 ఎకరాల్లో 101 ప్లాట్లు, మోకిలలో 165 ఎకరాల్లో 1321 ప్లాట్లు వేలంలో అమ్ముడు పోయాయి. అవన్నీ కూడా భారీగా ధర పలికింది. అయితే తొలి వాయిదా చెల్లింపు విషయంలో చాలామంది చేతులు ఎత్తేశారు. ప్రస్తుతం ఈ లేఅవుట్లలో 80 శాతం ప్లాట్లు అందుబాటులో ఉన్నాయి. వీటిని గుర్తించి మరోసారి వేలం వేసేందుకు సిద్ధమవుతున్నట్లు తెలుస్తోంది.అయితే కోకాపేట తదితర ప్రాంతాల్లో భూములు రికార్డు ధర పలకటం వెనకు కుట్ర ఉందనే ఆరోపణలు వచ్చాయి. ప్రైవేటు భూములు ఉన్న కొందరు రియల్ ఎస్టేట్ వ్యాపారులు ఉద్దేశపూర్వకంగా అక్కడ ధరలు పెంచేందుకు ఆన్‌లైన్‌లో అధిక ధరకు కోట్ చేశారనే ఆరోపణలు ఉన్నాయి. ఈ నేపథ్యంలోనే.. ఆయా ప్రాంతాల్లోని భూములు, ప్లాట్ల ఆన్‌లైన్ వేలానికి సంబంధించి ప్రస్తుతం నిర్ణయం తీసుకోవడానికి హెచ్ఎండీఏ మల్లగుల్లాలు పడుతున్నట్లు తెలుస్తోంది. రియల్ ఎస్టేట్‌పై మార్కెట్‌లో నెలకొన్న కొంత స్తబ్దత ప్రభావం వేలంపై పడే ఛాన్స్ ఉందని భావిస్తున్నారు.ప్రస్తుతం హెచ్ఎండీఏ పరిధిలోని పలు అభివృద్ధి పనులకు రూ.20 వేల కోట్ల వరకు అవసరమని అంచనా. హెచ్ఎండీఏ పరిధిలో దాదాపు 1000 ఎకరాలకు పైనే ప్రభుత్వ భూములు అందుబాటులో ఉన్నాయి. కొన్ని లేఅవుట్లలో ప్లాట్లు విక్రయించగా.. అందులో కొన్నింటికి డబ్బులు చెల్లించకపోవడంతో కేటాయింపులు క్యాన్సిల్ అయ్యాయి. ఇలాంటి ప్లాట్లను ఇప్పటివరకు 500 వరకు గుర్తించగా.. వీటిని విక్రయించి రూ.1000 కోట్లు ఆర్జించాలని ప్లాన్ చేస్తోంది. ఇప్పుడిప్పుడే రియల్ ఎస్టేట్ మార్కెట్ పుంజుకుంటుండగా.. పూర్తిస్థాయిలో ఊపు వచ్చిన తర్వాత వేలం వేస్తే మంచి డిమాండ్ ఉంటుందని అధికారులు భావిస్తున్నారు. త్వరలోనే వేలంపై నిర్ణయం తీసుకుంటామని చెబుతున్నారు.

## టెస్టుల పేరుతో దోపిడీ

**వరంగల్ :** తెలంగాణలోని పలు ఆస్పత్రుల తీరు రోజురోజుకూ వివాదాస్పదంగా మారుతోంది. కొందరు డాక్టర్లు పేదలను దోపిడీ చేస్తున్నారు. డయాగ్నస్టిక్ సెంటర్లు, ఆర్ఎంపీలతో కుమ్మక్కై కమిషన్లు దండుకుంటున్నారు. అవసరం టెస్టులు చేస్తున్నారు. మందులు అంటగడుతున్నారు.ఇన్నాళ్లు డాక్టర్ల దగ్గరకు వెళ్తే రోగం నయం అయ్యేది. కానీ ఇప్పుడు పరిస్థితి మారింది. వారు చేసే పనులు చూసి రోగులు అసహనం వ్యక్తం చేస్తున్నారు. కొన్ని ఆసుపత్రుల్లో అడుగు పెట్టగానే రకరకాల పరీక్షలు చేయడం, అవసరం లేకున్నా మందులు రాయడం, ఆపరేషన్లు చేస్తూ దోపిడీ చేస్తున్నారు. దీంతో హెల్త్ కార్డు ఉన్నవారు, డబ్బున్న వారు మాత్రమే ఆసుపత్రులకు వెళ్లే పరిస్థితులు ఎర్పడ్డాయి.పేదలు ప్రైవేట్ ఆసుపత్రులకు వెళ్తే.. ఉన్న ఆస్తులు, అవయవాలు అమ్ముకోవాల్సిన దుస్థితి నెలకొంది. కొందరు ప్రైవేట్ డాక్టర్లు కమిషన్లకు కక్కుర్తిపడి అవసరం లేకున్నా.. ప్రైవేటు డయాగ్నస్టిక్ సెంటర్లకు పరీక్షలకు సిఫార్సు చేస్తున్నారు. పక్కా ప్లాన్ ప్రకారం దోపిడీ చేస్తున్నారు. అటు పట్టించుకునే వారు లేక.. డయాగ్నస్టిక్ సెంటర్లు కూడా ఎక్కువ రేట్లు వసూలు చేస్తూ.. డబ్బులు లాగేస్తున్నారు.ఉదాహరణకు.. ఒక రోగి ఆర్ఎంపీ దగ్గరకు వెళ్తే.. అతను ఓ ప్రైవేట్ ఆస్పత్రికి రెఫర్ చేస్తారు. అందుకు సదరు ఆస్పత్రి వారు ఈ ఆర్ఎంపీకి కమిషన్ ఇస్తారు. అక్కడికి వెళ్లాక డాక్టర్ చూసి.. టెస్టులు రాస్తారు. సదరు డయాగ్నస్టిక్ సెంటర్‌కు వెళ్లాలని సూచిస్తారు. ఆ డయాగ్నస్టిక్ సెంటర్ నిర్వాహకులు ఈ డాక్టర్‌కు కమిషన్ ఇస్తారు. వచ్చాక మళ్లీ మందుల పేరుతో బాదేస్తారు. ఇలా ఆర్ఎంపీ దగ్గర్నుంచి మొదలుపెట్టి.. మెడికల్ షాపు వరకు నిలువు దోపిడీ చేస్తున్నారు.మెడికల్ ఎస్టాబ్లిష్మెంట్ చట్టం ప్రకారం.. ప్రతి ఆస్పత్రిలో వైద్యుల ఫీజు, రోగ నిర్ధారణ పరీక్షల ఫీజుల వివరాలు రాసిన బోర్డులు పెట్టాలి. అవి రోగులకు కనిపించేలా ఉండాలి. అలా చేయని ఆసుపత్రులు, క్లినిక్‌లు, స్కానింగ్ కేంద్రాలపై వైద్యారోగ్య శాఖ అధికారులు చర్యలు తీసుకోవచ్చు. కానీ అధిక చార్జీల వసూలు కట్టడి అంశం చట్టంలో లేదు. ఇది ప్రైవేట్ ఆస్పత్రులకు వరంగా మారింది.హైదరాబాద్‌లో ఓ ప్రైవేట్ ఆస్పత్రి డబ్బుల కోసం మరీ దిగజారిపోయింది. మృతదేహానికి ఏకంగా 2 రోజులు ట్రీట్‌మెంట్ చేశారు. దీనిపై మీడియాలో కథనాలు రావడంతో.. మంత్రి దామోదర రాజనర్సింహా ఆగ్రహం వ్యక్తం చేశారు. విచారణకు ఆదేశించారు. దీంతో మదీనాగూడ సిద్ధార్థ ఆస్పత్రిలో అధికారులు తనిఖీలు చేశారు. రంగారెడ్డి జిల్లా డీఎంహెచ్ఓ ఆధ్వర్యంలో తనిఖీలు జరిగాయి. ఇలా ఎన్నో ఆస్పత్రులు పేదలను దోచుకు తింటున్నాయి.

## స్వదేశీ భావజాలంతో
# దేశం ఆర్థికంగా మనుగడ సాధిస్తుంది









**స్వదేశీ మేళా తో ఉత్పత్తులు, వ్యాపారులకు, కళాకారులకు గుర్తింపు...**

**షణ్ముఖ వెలుగు స్టేట్ బ్యూరో రాము అల్లాడి హైదరాబాదు ఫిబ్రవరి 12:** స్వదేశీ జాగరణ మంచ్ నిర్వహిస్తున్న స్వదేశీ మేళా తో స్థానిక కళాకారులు, ఉత్పత్తులు,వ్యాపారులను అమితంగా ప్రోత్సహించడం అభినందనీయమని,స్వదేశీ భావజాలం కలిగి ఉండి స్వదేశీ వస్తువులను కొనుగోలు చేయడం వల్ల దేశానికి ఆర్థిక ప్రయోజనమే కాకుండా, కుటుంబం, గ్రామం, రాష్ట్రం, దేశం మొత్తం స్వయం సమృద్ధిని సాధిస్తుందని స్వావలంబి భారత్ అభియాన్ ప్రాంత కో కన్వీనర్ ఇంద్రసేనారెడ్డి, స్వదేశీ జాగరణ మంచ్ దక్షిణ మధ్య క్షేత్ర సంఘటన కార్యదర్శి జగదీష్ జి , రాష్ట్రీయ స్వయం సేవక్ సంఘ్ తెలంగాణ పూర్వ సంఘ్ చాలక్ బుర్రా దక్షిణామూర్తి అన్నారు. బుధవారం స్వదేశీ మేళా ప్రారంభోత్సవ సందర్భంగా ముఖ్య అతిథులుగా హాజరైన వారు మాట్లాడుతూ ముఖ్యంగా స్వదేశీ అనేది మన స్వయం సమృద్ధి తో పాటు దేశ ఆత్మ నిర్భరతను అన్ని రంగాల్లో సహకారం చేసే అద్భుత తారక మంత్రమన్నారు. ముఖ్యంగా స్వదేశీ వస్తువుల తయారీ దిగుమతి చేసుకున్న వస్తువులపై ఆధారపడటాన్ని అధిగమించడం లో సహాయపడుతుందని , ప్రజలు స్వదేశీ వస్తువులు, ఉత్పత్తులను ఉపయోగించాలని వారు ఈ సందర్భంగా పిలుపునిచ్చారు. ప్రధానంగా స్వదేశీ వస్తువుల తయారీదారుల కోసం కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అందిస్తున్న పథకాలు, ప్రయోజనాలు సద్వినియోగం చేసుకోవాలన్నారు. స్వదేశీ మేళా ప్రోగ్రాంలో భాగంగా పాలిటెక్నిక్, ఇంజనీరింగ్ విద్యార్థులకు వర్క్ షాప్ నిర్వహించారు. విద్యా తో పాటుగా ఉద్యోగం, వ్యాపారం లల్లో రాణించాలని, ఉద్యోగం ఇచ్చే స్థాయికి ఎదగాలని ఈ వర్క్ షాప్ కార్యక్రమంలో పాల్గొన్న కరీంనగర్ పోలీస్ ట్రైనింగ్ సెంటర్ సూపరింటెండెంట్ సుంకర శ్రీనివాస్ ఐవివై స్కూల్ చైర్మన్ పసువుల మహేష్ సూచించారు. ఈ సందర్భంగా పలు కీలక అంశాలపై పై సూచనలు చేసి, విద్యార్థుల భవిష్యత్తును తీర్చిదిద్దు కోవడానికి పలు ఉదాహరణలు చెప్పారు. ఇట్టి కార్యక్రమంలో స్వదేశీ మేళా బాధ్యులు ముక్క హరీష్ బాబు, గంప వెంకట్, కళ్లెం వాసుదేవ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ఉప్పల్ స్టేడియంలో సెలబ్రిటీ క్రికెట్ లీగ్-2025

**- నిర్వహణకు కట్టుదిట్టమైన భద్రత : సీపీ సుధీర్ బాబు**

**- రాజీవ్ గాంధీ స్టేడియంలో ఈ నెల 14, 15 తేదీల్లో రోజుకు రెండు టి 20 మ్యాచ్ లు**






**షణ్ముఖ వెలుగు సిటీ ప్రతినిధి ఫిబ్రవరి 12:** పదకొండవ సీజన్ సెలబ్రిటీ క్రికెట్ లీగ్-2025 క్రికెట్ పోటీలలో భాగంగా ఈ నెల 14,15 తేదీల్లో ఉప్పల్ రాజీవ్ గాంధీ అంతర్జాతీయ క్రికెట్ స్టేడియంలో రెండు రోజుల పాటు జరగనున్న టీ 20 మ్యాచ్ ల నిర్వహణకు సంబంధించిన భద్రతా ఏర్పాట్ల గురించి రాజీవ్ గాంధీ ఉప్పల్ స్టేడియంలో రాచకొండ కమిషనర్ సుధీర్ బాబు ఐపిఎస్ సీసీ ఎల్ నిర్వాహకులతో కో ఆర్డినేషన్ సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో స్టేడియం అధికారులు, జిహెచ్ఎంసి, విద్యుత్ శాఖ, రెవెన్యూ శాఖ అధికారులతో పాటు ఇంటెలిజెన్స్, స్పెషల్ బ్రాంచ్, రిజర్వ్ పోలీసు వంటి వివిధ పోలీసు విభాగాలు నుండి సంబంధిత అధికారులు పాల్గొన్నారు. ఈ సమావేశంలో సీపీ సుధీర్ బాబు ఐపీఎస్ మాట్లాడుతూ ఉప్పల్ స్టేడియంలో జరిగే క్రికెట్ మ్యాచ్ ల శాంతి భద్రతలకు విఘాతం కలగకుండా, తగిన విధంగా పటిష్టమైన భద్రతా ఏర్పాట్లు చేయాలని అధికారులకు సూచించారు. ప్రేక్షకులకు ఎటువంటి అసౌకర్యం కలుగకుండా బందోబస్తు ఏర్పాట్లు చేయాలని, వివిధ భాషల సినిమా తారలు పాల్గొనే సెలబ్రిటీ క్రికెట్ పోటీలు కావటం వల్ల భారీ సంఖ్యలో ప్రేక్షకులు వచ్చే అవకాశం ఉంటుంది కాబట్టి జాగ్రత్తగా ఉండాలని అధికారులకు సూచించారు. రాచకొండ కమిషనరేట్ పరిధిలో జరుగనున్న అన్ని రకాల క్రికెట్ మ్యాచ్ ల నిర్వహణలో ఎలాంటి అవాంచనీయ సంఘటనలు జరగకుండా అవసరమైన అన్ని రకాల సెక్యూరిటీ పరమైన జాగ్రత్తలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. సెలబ్రెటీ క్రికెట్ లీగ్ ప్రతినిధులతో సమన్వయం చేసుకోవాలని అధికారులకు సూచించారు. కూల్ డ్రింక్స్, ఇతర ఆహార పదార్థాల ధరలు నిబంధనల మేరకు ఉండేలా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. స్టేడియం పరిసరాల్లో సీసీటీవీ లను ఏర్పాటు చేయాలని సూచించారు. ప్రేక్షకులకు ఎటువంటి అసౌకర్యం కలుగకుండా ఉండేందుకు అవసరమైన పార్కింగ్ ఏర్పాట్లు చేయాలని సూచించారు. ప్రతి ఒక్కరి కదలికలు సీసీటీవీ కెమెరాల్లో నిక్షిప్తం అవుతాయని పేర్కొన్నారు. మీడియా ప్రతినిధులకు, ఇతరులకు ఇచ్చే పాసులు జారీలో తగిన విధంగా జాగ్రత్తలు తీసుకోవాలని నిర్వాహకులకు సూచించాలని అధికారులను ఆదేశించారు.

ఈ సమావేశంలో ఎస్బి డీసీపీ నరసింహా రెడ్డి, ఎస్ఓటి డిసిపి రమణారెడ్డి, ట్రాఫిక్ డిసిపి మల్లారెడ్డి, హెడ్ క్వార్టర్ డిసిపి శ్యాం, మల్కాజ్ గిరి అడిషనల్ డీసీపీ వెంకటరమణ, అడిషనల్ డిసిపి సిఎస్డబ్ల్యు ఏసిపి శ్రీనివాసరావు, మల్కాజ్ గిరి ఏసిపి చక్ర చక్రపాణి,సెలబ్రెటీ క్రికెట్ లీగ్ ఫౌండర్ విష్ణువర్ధన్ ఇందూరి,బృంద సభ్యులు, తదితర అధికారులు పాల్గొన్నారు.

## బాచుపల్లి ఎస్ ఆర్ జూనియర్ కాలేజీలో
# సీనియర్ ఇంటర్ విద్యార్థిని అనుమానాస్పద మృతి






**విషయం గోప్యంగా ఉంచిన కళాశాల యాజమాన్యం**

**షణ్ముఖ వెలుగు కుత్బుల్లాపూర్ ప్రతినిధి ఫిబ్రవరి 12:** బాచుపల్లి లోని ఎస్ ఆర్ జూనియర్ రెసిడెన్షియల్ కళాశాలలో సీనియర్ ఇంటర్ చదువుతున్న విద్యార్థిని పూజిత బుధవారం ఉదయం కళాశాల బిల్డింగ్ లో అనుమానాస్పదంగా మృతి చెందింది. విద్యార్థిని ఉదయం మృతి చెందినప్పటికీ కళాశాల యాజమాన్యం విద్యార్థిని తల్లిదండ్రులకు ఎలాంటి సమాచారం ఇవ్వకుండా గోప్యంగా ఉంచారు. గుట్టు చప్పుడు కాకుండా మృతదేహాన్ని గాంధీ ఆసుపత్రికి తరలించి ఆపై తీరికగా తల్లిదండ్రులకు సమాచారం అందించారు. మీ అమ్మాయి బాత్ రూమ్ లో జారి కిందపడిందని, హాస్పిటల్ లో చేర్పించాం అని ఒకసారి... మీ అమ్మాయి సూసైడ్ చేసుకుంది మీరూ మీ అమ్మాయిని చూసుకోవడానికి గాంధీ ఆసుపత్రికి రండి అని మరోసారి చెప్పారు. ఇలా పొంతన లేని సమాధానాలతో విద్యార్థిని తల్లిదండ్రులకు అసలు ఏం జరిగిందో తెలియజేయాలని కళాశాల వద్ద విద్యార్థిని కుటుంబ సభ్యులు ఆందోళన చేశారు. తమ అమ్మాయి మృతికి కళాశాల వేధింపులే కారణమని న్యాయం చేయాలని విద్యార్థిని తల్లిదండ్రులు డిమాండ్ చేశారు. బాచుపల్లి పోలీసులు ఘటన స్థలానికి చేరుకొనికేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.



బిజినెస్

# దలాల్ స్ట్రీట్‌కు ట్రంప్ టారిఫ్‌ల దడ

## బంగారం@ 88,500



న్యూఢిల్లీ : బంగారం ధర భగ్గుమంటోంది. పేద, సామాన్యులు కొనలేని స్థాయికి చేరింది. ఒక్క రోజులోనే రూ. 2,430 పెరిగింది. మునుపెన్నడూ లేని స్థాయిలో 10 గ్రాముల అపరంజి రూ. 88,000 మార్క్‌ను దాటేసింది. ట్రంప్ టారిఫ్ యుద్ధ భయాలు, రూపాయి పతనం పసిడి ధరలను ఎగిసిపడేలా చేస్తోన్నాయి. సోమవారం న్యూఢిల్లీ బులియన్ మార్కెట్‌లో 99.9 శాతం స్వచ్ఛత కలిగిన బంగారం ధర రూ. 88,500గా పలికిందని ఆల్ ఇండియా సరఫా అసోసియేషన్ వెల్లడించింది. గత వారం ముగింపు నాటికి అపరంజి ధర రూ. 86,070గా నమోదయ్యింది. కిలో వెండిపై రూ. 1,000 పెరిగి రూ. 97,500గా పలికింది. అపరంజి ఒక్క పూటలోనే రూ. 2వేల పైగా పెరగడం ఆందోళనకరం. ప్రపంచ మార్కెట్‌లోనూ స్పాట్‌గోల్డ్ ఔన్స్ ధర రూ. 2,900 డాలర్లను దాటేసింది. ఔన్స్ ధర 3,000కే చేరొచ్చని నిపుణులు అంచనా వేస్తున్నారు. అంతర్జాతీయ పరిణమాలు, వరుసగా పడిపోతున్న రూపాయి విలువ బంగారం ధర పెరుగుదలకు కారణమని ఆలిండియా సరాఫా అసోసియేషన్ తెలిపింది. అమెరికా దిగుమతి చేసుకునే అల్యూమినియం, స్టీల్‌పై 25 శాతం సుంకం విధిస్తామని అధ్యక్షుడు ట్రంప్ పేర్కొనడంతో బంగారం ధర భగ్గుమంది. ట్రంప్ వాణిజ్య యుద్ధ భయాలతో సురక్షిత పెట్టుబడి సాధనంగా భావించే బంగారానికి డిమాండ్‌ను పెంచింది. టారిఫ్‌లు పెరిగితే ద్రవ్యోల్బణం పెరిగి, ఆర్థిక వృద్ధి మందగిస్తుందన్న భయాలు బంగారానికి డిమాండ్ పెంచుతున్నాయని నిపుణులు విశ్లేషిస్తున్నారు.

## భారీగా పడిపోయిన పామాయిల్ దిగుమతులు



భారత్ పామాయిల్ దిగుమతులు 2025 జనవరిలో 14 ఏళ్ల కనిష్టానికి పడిపోయాయి. అదే సమయంలో సోయా దిగుమతులు భారీగా పెరిగాయి. సోయా దిగుమతులు మునుపటి సంవత్సరంతో పోలిస్తే రెట్టింపు కంటే ఎక్కువ నమోదయ్యాయి. పామాయిల్ శుద్ధి చేసేందుకు అయ్యే ఖర్చు.. దానివల్ల సమకూరే మార్జిన్లు సోయా దిగుమతులకు కారణమైనట్లు నిపుణులు చెబుతున్నారు. పామాయిల్ దిగుమతులు పడిపోవడానికిగల కొన్ని కారణాలను విశ్లేషిస్తున్నారు. దిగుమతి చేసుకున్న పామాయిల్ రిఫైనింగ్ మార్జిన్లు తక్కువగా ఉంటున్నాయి. చాలా కంపెనీల రెవెన్యూపై దీని ప్రభావం పడుతుంది. అంతర్జాతీయ మార్కెట్‌లో కొన్ని ప్రాంతాలు పామాయిల్ ధరలను టన్నుకు 80-100 డాలర్లు తగ్గించాయి. అయినప్పటికీ దిగుమతులు మందగించాయి. ఇండోనేషియా, మలేషియా వంటి ప్రధాన పామాయిల్ ఉత్పత్తి దేశాలు ఎగుమతి సరఫరాలను కఠినతరం చేశాయి. ఇది సోయా నూనె వైపు మళ్లడానికి మరింత ప్రోత్సహించింది. ప్రపంచంలోనే అత్యధికంగా కూరగాయల నూనె(ఎడిబుల్ ఆయిల్)లను కొనుగోలు చేస్తున్న భారత్ పామాయిల్ దిగుమతులు తగ్గడం ప్రపంచ మార్కెట్లపై గణనీయమైన ప్రభావం చూపుతుందని నిపుణులు భావిస్తున్నారు. భారత్ నుంచి డిమాండ్ తగ్గడంతో మలేషియా పామాయిల్ ధరలు తగ్గే అవకాశం ఉందని అంచనా వేస్తున్నారు. ఫిబ్రవరిలో పామాయిల్ దిగుమతులు స్వల్పంగా పెరిగే అవకాశం ఉన్నప్పటికీ అవి సాధారణం కంటే తక్కువగానే ఉంటాయని భావిస్తున్నారు. సోయా దిగుమతులు కొద్దిగా తగ్గవచ్చని, సన్‌ఫ్లవర్ నూనె దిగుమతులు స్వల్పంగా పెరగవచ్చని సాల్వెంట్ ఎక్స్‌ట్రాక్టర్స్ అసోసియేషన్ ఆఫ్ ఇండియా (ఎస్ఈఏ) అంచనా వేసింది.



ముంబయి: దేశీయ స్టాక్ మార్కెట్లు వరుసగా ఐదో సెషన్‌లోనూ కుప్పకూలాయి. అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ టారిఫ్‌ల పెంపునతో వాణిజ్య యుద్ధానికి తెరలేపడంతో దలాల్ స్ట్రీట్ బెంబేలెత్తుతోంది. ఎఫ్ఐఐలు తరలిపోవడం, రూపాయి పతనం, దేశీయంగా ఎలాంటి సానుకూలాంశాలు కానరాకపోవడంతో ఇన్వెస్టర్లు భారీ నష్టాలను చవి చూస్తున్నారు. మంగళవారం సెషన్‌లోనూ బ్యాంకింగ్, ఆటో, లోహ, ఐటి స్టాక్స్ నేల చూపులు చూడటంతో మార్కెట్లు భారీ నష్టాలను ఎదుర్కొన్నాయి. బీఎస్ఈ సెన్సెక్స్ 1,018 పాయింట్లు లేదా 1.32 శాతం పతనమై 76,293కు దిగజారింది. ఇంట్రాడేలో ఏకంగా 1,281 పాయింట్లు క్షీణించి 76,030.59 కనిష్ట స్థాయిని తాకింది. ఎన్ఎస్ఈ నిఫ్టీ 310 పాయింట్లు లేదా 1.32 శాతం కోల్పోయి 23,071 వద్ద ముగిసింది. స్మాల్, మిడ్‌క్యాప్ స్టాక్స్ అమ్మకాల ఒత్తిడితో తీవ్రంగా నష్టపోయాయి. స్మాల్ క్యాప్ 3.40 శాతం, మిడ్‌క్యాప్ 2.88 శాతం చొప్పున పతనమయ్యాయి. రియాల్టీ 3.14 శాతం, ఇండిస్ట్రీయల్ 2.87 శాతం, క్యాపిటల్ గూడ్స్ 2.59 శాతం, లోహ సూచీ 2.23 శాతం చొప్పున నష్టపోయాయి. బీఎస్ఈలో లిస్టెడ్ కంపెనీల మార్కెట్ క్యాపిటలైజేషన్ రూ. 9 లక్షల కోట్లు పైగా హరించుకుపోయి రూ. 408 లక్షల కోట్లకు పరిమితమయ్యింది. ఐదు సెషన్లలో మొత్తంగా రూ. 16.97 లక్షల కోట్ల సంపద ఆవిరయ్యింది. దీంతో మదుపర్లు ఆ మొత్తాన్ని కోల్పోయినట్లయ్యింది. సెన్సెక్స్-30 సూచీలో ఒక్క భారతీ ఎయిర్‌టెల్ మినహా మిగిలిన అన్ని షేర్లూ నష్టాల్లో ముగిశాయి. జొమాటో, టాటా స్టీల్, టాటా మోటార్స్, పవర్‌గ్రిడ్ కార్పొరేషన్, ఎల్అండ్‌టీ షేర్లు అధికంగా నష్టపోయిన వాటిలో టాప్‌లో ఉన్నాయి. అంతర్జాతీయంగా ముడి చమురు బ్యారెల్ ధర 76 డాలర్ల వద్ద ట్రేడింగ్ కాగా.. బంగారం ఔన్సు 2932 డాలర్ల వద్ద నమోదవుతోంది. గడిచిన రెండు నెలల్లో స్మాల్ క్యాప్ స్టాక్స్ 17.5 శాతం పతనమయ్యాయి. 131 సూచీలు 52 వారాల కనిష్ట స్థాయిని తాకాయి. స్టీల్, అల్యూమినియం దిగుమతు లపై 25 శాతం సుంకాలు విధిస్తామని ట్రంప్ ప్రకటించడం తో రెండో రోజు అంతర్జాతీయ, జాతీయ మార్కెట్లలో ప్రతికూ లత నెలకొంది. విదేశీ సంస్థాగత మదుపర్లు (ఎఫ్ఐఐ) భారత మార్కెట్ల నుంచి ఈక్విటీ తరలించుకుపోవడం కొనసాగుతోం ది. ఫిబ్రవరి 10న రూ. 2,463 వేల కోట్ల విలువైన షేర్లను అమ్మేశారు. ఈ ఏడాదిలో ఇప్పటి వరకు 9.94 బిలియన్ డాలర్లు విలువ చేసే ఈక్విటీలను విక్రయించారు. ఫెడరల్ రిజర్వ్ ఛైర్మన్ జెరోమ్ పొవెల్ టారిఫ్, ద్రవ్యోల్బణంపై సెనెట్ బ్యాంకింగ్, హౌసింగ్ అర్బన్ అఫైర్స్ కమిటీ ముందు మాట్లడనున్నారు. భవిష్యత్తులో వడ్డీ తగ్గింపునపై సంకేతాలు ఇవ్వొచ్చనే అంచనాలు ఇన్వెస్టర్లను అవిశ్వాసానికి గురి చేస్తోన్నాయి. ఢిల్లీ ఎన్నికల్లో బీజేపీ విజయం సాధించినప్పటికీ మార్కెట్లలో కనీసం జోష్ లేకపోవడం పరిశ్రమ వర్గాలను ఆందోళనకు గురి చేస్తోంది. మరోవైపు ఆర్బీఐ వడ్డీ రేట్లను తగ్గించినప్పటికీ.. బడ్జెట్‌లో మధ్య తరగతికి ఆదాయ పన్ను పరిమితిని పెంచినప్పటికీ ఆర్థిక వ్యవస్థ వృద్ధిపై పెరుగుతున్న అనుమానాలు ఇన్వెస్టర్లను అమ్మకాలకు మొగ్గు చూపేలా చేస్తోన్నా యని నిపుణులు భావిస్తున్నారు. ఇలాంటి క్లిష్ట సమయంలో రిటైల్ ఇన్వెస్టర్లు మార్కెట్లకు దూరంగా ఉండటమే మేలని అభిప్రాయపడుతోన్నారు.

# హెూమ్ లోన్ తీసుకుంటున్నారా?



మీరు కూడా ఇల్లు కొనడానికి లేదా వస్తువులు కొనడానికి మొదటిసారి గృహ రుణం తీసుకోవాలని ఆలోచిస్తుంటే, మీరు దాని గురించి ప్రతిదీ అర్థం చేసుకోవాలి. మీరు గృహ రుణం తీసుకునే సమయంలో ఎక్కువ కాలం ఈఎంఐలతో కొనసాగకూడదనుకుంటే, గృహ రుణం తీసుకునే ముందు మీరు కొన్ని విషయాలు తెలుసుకోవాలి. తద్వారా మీరు రుణాన్ని సులభంగా తిరిగి చెల్లించవచ్చు. అధిక ఈఎంఐ భారాన్ని మోయాల్సిన అవసరం లేదు. గృహ రుణం తీసుకునేటప్పుడు ముందుగా మీ ఈఎంఐ ని లెక్కించండి. లోన్ మొత్తం, వడ్డీ రేటు, లోన్ కాలపరిమితి ఆధారంగా మీరు ముందుగానే ఈఎంఐని అంచనా వేయవచ్చు. చాలా బ్యాంకులు ఇప్పటికే మీకు ఈఎంఐ వివరాలను అందిస్తాయి. మీ నెలవారీ వాయిదాలు ఎంత అవుతాయో మీరు సులభంగా తెలుసుకోవచ్చు. ఇది మీ బడ్జెట్‌కు సరిపోతుందో లేదో నిర్ణయించుకోవడానికి ఇది మీకు సహాయపడుతుంది. రుణంలో ప్రధాన సమస్య వడ్డీ రేటు. ఇది మీ ఈఎంఐ ని ప్రభావితం చేస్తుంది. కాబట్టి గృహ రుణం తీసుకునే ముందు, వివిధ బ్యాంకుల వడ్డీ రేట్ల గురించి తెలుసుకోండి. అలాగే ఏ బ్యాంకు మీకు తక్కువ వడ్డీ రేటు ఇస్తుందో నిర్ధారించుకోండి. తద్వారా మీ ఈఎంఐ తగ్గుతుంది. రుణ వ్యవధి ఎక్కువైతే ఈఎంఐ తక్కువగా ఉంటుంది. కానీ వడ్డీ ఎక్కువగా ఉంటుంది. అందుకే మీ ఆర్థిక పరిస్థితిని దృష్టిలో ఉంచుకుని రుణ వ్యవధిని ఎంచుకోండి. స్వల్పకాలిక రుణాలపై వడ్డీ రేటు తక్కువగా ఉంటుంది కానీ ఈఎంఐ ఎక్కువగా ఉంటుంది. దీర్ఘకాలిక రుణాలపై ఈఎంఐ తక్కువగా ఉంటుంది. కానీ మీరు ఎక్కువ వడ్డీ చెల్లించాల్సి రావచ్చు. గృహ రుణం తీసుకునే ముందు మీ నెలవారీ ఆదాయం, ఖర్చులను సరిగ్గా అంచనా వేయండి. లోన్ ఈఎంఐ చెల్లించిన తర్వాత కూడా, పొదుపు కోసం మీ దగ్గర తగినంత డబ్బు ఉందని నిర్ధారించుకోండి. అధిక ఖర్చుల కారణంగా ఈఎంఐ లు చెల్లించడం కష్టం కావచ్చు. ఇది ఆర్థిక ఒత్తిడిని పెంచుతుంది. చాలా బ్యాంకులు మీ గృహ రుణానికి ముందస్తు చెల్లింపు చేసే అవకాశాన్ని మీకు అందిస్తాయి. మీరు ప్రారంభంలో మంచి మొత్తాన్ని చెల్లిస్తే మీ రుణం తగ్గుతుంది. మీ ఈఎంఐ కూడా తక్కువగా ఉంటుంది. గృహ రుణం తీసుకునేటప్పుడు, వడ్డీ రేటును మాత్రమే కాకుండా, బ్యాంకు విధించే ఇతర ఛార్జీలను కూడా గుర్తుంచుకోండి. మీరు రుణాన్ని ముందుగానే చెల్లించాలనుకుంటే, తర్వాత ఊహించని ఖర్చులను ఎదుర్కోవాల్సిన అవసరం లేకుండా జరిమానాల గురించి తెలుసుకోండి. కొన్ని బ్యాంకులు గృహ రుణాలతో పాటు బీమా పథకాలను కూడా అందిస్తాయి. ఇవి రుణం తిరిగి చెల్లించే సమయంలో ఏవైనా ఊహించని సంఘటనల నుండి రక్షణ కల్పిస్తాయి. కానీ బీమా నిబంధనలు, ఛార్జీలను తెలుసుకోవడం ముఖ్యం. గృహ రుణం తీసుకునేటప్పుడు, మీ ఆరోగ్యం, పిల్లల చదువు లేదా ఇతర అవసరాలకు తగినంత డబ్బు మీ వద్ద ఉందని నిర్ధారించుకోండి.

స్పోర్ట్స్

# వారెవ్వా!.. శుబ్‌మన్ గిల్ ప్రపంచ రికార్డు



టీమిండియా యువ ఓపెనర్, వైస్ కెప్టెన్ శుబ్‌మన్ గిల్ సూపర్ సరికొత్త చరిత్ర లిఖించాడు. వన్డేల్లో సౌతాఫ్రికా బ్యాటర్ హాషీం ఆమ్లా పేరిట ఉన్న ప్రపంచ రికార్డును బద్దలు కొట్టాడు. ఇంగ్లండ్‌తో మూడో వన్డే సందర్భంగా శతకం బాదిన 'ప్రిన్స్' ఈ ఘనత సాధించాడు. కాగా ఐసీసీ చాంపియన్స్ ట్రోఫీ-2025కి ముందు టీమిండియా స్వదేశంలో ఇంగ్లండ్‌తో మూడు వన్డేల సిరీస్ ఆడుతోంది. ఇందులో భాగంగా తొలుత నాగ్‌పూర్‌లో నాలుగు వికెట్ల తేడాతో పర్యాటక జట్టును ఓడించిన రోహిత్ సేన.. కటక్‌లో జరిగిన రెండో వన్డేలోనూ అదే ఫలితాన్ని పునరావృతం చేసింది. తద్వారా సిరీస్‌ను 2-0తో కైవసం చేసుకుంది.

### గిల్ సూపర్ సెంచరీ

ఈ క్రమంలో ఇరుజట్ల మధ్య అహ్మదాబాద్ వేదికగా నామామాత్రపు మూడో వన్డేలోనూ గెలిచి క్లీన్‌స్వీప్ చేయాలనే లక్ష్యంతో ఉంది. నరేంద్ర మోదీ స్టేడియంలో బుధవారం నాటి ఈ మ్యాచ్‌లో టాస్ ఓడిన భారత జట్టు తొలుత బ్యాటింగ్‌కు దిగింది. అయితే, గత మ్యాచ్‌లో శతకం(119) బాదిన కెప్టెన్, ఓపెనర్ రోహిత్ శర్మ(1) ఈసారి విఫలం కాగా.. మరో ఓపెనర్ శుబ్‌మన్ గిల్ మాత్రం సెంచరీతో మెరిశాడు.

### తొలి యాభై ఇన్నింగ్స్‌లో

మొత్తంగా 102 బంతులు ఎదుర్కొని 112 పరుగులు సాధించాడు. గిల్ ఇన్నింగ్స్‌లో ఏకంగా పద్నాలుగు ఫోర్లతో పాటు మూడు సిక్సర్లు ఉన్నాయి. ఈ క్రమంలోనే గిల్ హాషీం ఆమ్లాను అధిగమించాడు. వన్డేల్లో ఆడిన తొలి యాభై ఇన్నింగ్స్‌లో అత్యధిక పరుగులు చేసిన బ్యాటర్‌గా ప్రపంచ రికార్డు సృష్టించాడు. అంతేకాదు.. ఒకే వేదికపై మూడు ఫార్మాట్లలో శతకం బాదిన ఐదో బ్యాటర్‌గానూ శుబ్‌మన్ గిల్ చరిత్రకెక్కాడు. ఇక ఇంగ్లండ్ స్పిన్నర్ ఆదిల్ రషీద్ బౌలింగ్‌లో బౌల్డ్ కావడంతో మూడో వన్డేలో గిల్ సెంచరీ ఇన్నింగ్స్‌కు తెరపడింది.

### కోహ్లి కూడా ఫామ్‌లోకి

ఇక ఈ మ్యాచ్‌తో మరో స్టార్ బ్యాటర్ విరాట్ కోహ్లి కూడా ఫామ్‌లోకి వచ్చాడు. అహ్మదాబాద్‌లో 55 బంతులు ఎదుర్కొని ఏడు ఫోర్లు, ఒక సిక్సర్ సాయంతో 52 పరుగులు సాధించాడు. మరోవైపు.. నాలుగో నంబర్ బ్యాటర్ శ్రేయస్ అయ్యర్ కూడా అద్భుత హాఫ్ సెంచరీ(64 బంతుల్లో 78)తో మెరిశాడు. ఇదిలా ఉంటే.. 2019లో టీమిండియా తరఫున అరంగేట్రం చేసిన శుబ్‌మన్ గిల్ ఇప్పటి వరకు 50 వన్డేలు, 32 టెస్టులు, 21 టీ20లు ఆడాడు. వరుసగా ఆయా ఫార్మాట్లలో 2587, 1893, 578 పరుగులు చేశాడు.

## చరిత్ర సృష్టించిన కోహ్లి..

## భారత తొలి బ్యాటర్‌గా అరుదైన రికార్డు



అహ్మదాబాద్ వన్డే సందర్భంగా టీమిండియా స్టార్ బ్యాటర్ విరాట్ కోహ్లి సరికొత్త చరిత్ర సృష్టించాడు. అన్ని ఫార్మాట్లలో కలిపి ఇంగ్లండ్‌పై అత్యధిక పరుగులు చేసిన భారత బ్యాటర్‌గా రికార్డులకెక్కాడు. ఓవరాల్‌గా ఈ జాబితాలో కోహ్లి ఆరో స్థానంలో ఉన్నాడు.

కాగా గత కొంతకాలంగా కోహ్లి వరుస వైఫల్యాలతో సతమవుతున్న విషయం తెలిసిందే. గత పన్నెండు ఇన్నింగ్స్‌లో అతడు చేసిన పరుగులు వరుసగా 4, 1, 5, 100లి, 7, 11, 3, 36, 5, 17, 6, 6. ఈ క్రమంలో సొంతగడ్డపై ఇంగ్లండ్‌తో వన్డే సిరీస్ లోనైనా కోహ్లి ఫామ్‌లో?కి వస్తాడని భావిస్తే.. మోకాలి గాయం కారణంగా నాగ్‌పూర్ వేదికగా జరిగిన తొలి మ్యాచ్‌కు దూరమయ్యాడు.

### కేవలం ఐదు పరుగులు

అనంతరం కటక్‌లో జరిగిన రెండో వన్డేతో పునరాగమనం చేసిన కోహ్లి పూర్తిగా విఫలమయ్యాడు. ఎనిమిది బంతులు ఎదుర్కొని ఒక ఫోర్ సాయంతో కేవలం ఐదు పరుగులు చేసి నిష్క్రమించాడు. ఆదిల్ రషీద్ బౌలింగ్‌లో ఫిల్ సాల్ట్‌కు క్యాచ్ ఇచ్చి వికెట్ కీపర్ క్యాచ్‌గా వెనుదిరిగాడు. ఈ క్రమంలో అహ్మదాబాద్ వేదికగా మూడో వన్డేలోనైనా బ్యాట్ ఝులిపిస్తాడని అభిమానులు ఆశగా ఎదురుచూస్తున్న తరుణంలో కోహ్లి ఓ అరుదైన ఘనత సాధించడం విశేషం. అంతర్జాతీయ క్రికెట్‌లో ఇంగ్లండ్‌పై నాలుగు వేల పరుగులు పూర్తి చేసుకున్న తొలి భారత బ్యాటర్‌గా నిలిచాడు. కాగా కోహ్లి ఇంగ్లండ్‌పై ఇప్పటి వరకు ఎనిమిది శతకాలు బాదడంతో పాటు 23 హాఫ్ సెంచరీలు కూడా చేశాడు. సగటు 41.23.

### హాఫ్ సెంచరీతో మెరిసిన కోహ్లి

ఇదిలా ఉంటే.. ఇంగ్లండ్‌తో మూడు వన్డేల సిరీస్‌ను టీమిండియా ఇప్పటికే 2-0తో సొంతం చేసుకుంది. ఇరుజట్ల మధ్య బుధవారం నాటి నామమాత్రపు మూడో వన్డేకు అహ్మదాబాద్‌లోని నరేంద్ర మోదీ స్టేడియం ఇందుకు వేదిక. ఇందులో టాస్ గెలిచిన ఇంగ్లండ్ తొలుత బౌలింగ్ ఎంచుకుని భారత్‌ను బ్యాటింగ్‌కు ఆహ్వానించింది. అయితే, ఆదిలోనే టీమిండియాకు ఎదురుదెబ్బ తగిలింది. ఓపెనర్, కెప్టెన్ రోహిత్ శర్మ ఒక్క పరుగు మాత్రమే చేసి అవుటయ్యాడు. మార్క్ వుడ్ బౌలింగ్‌లో ఫిల్ సాల్ట్‌కు క్యాచ్ ఇచ్చి పెవిలియన్ చేరాడు. మరోవైపు.. వన్‌డౌన్ బ్యాటర్ కోహ్లి(52), ఓపెనర్ శుబ్‌మన్ గిల్ ఇద్దరూ అర్ధ శతకాలు పూర్తి చేసుకున్నారు. ఆదిల్ రషీద్ బౌలింగ్‌లో సాల్ట్‌కు క్యాచ్ ఇచ్చిన కోహ్లి అవుటయ్యాడు.

## ఇంగ్లండ్‌కు ఊహించని షాక్.. అతడికి గాయం



ఐసీసీ ఛాంపియన్స్ ట్రోఫీ-2025కు ముందు ఇంగ్లండ్‌కు గట్టి ఎదురు దెబ్బ తగిలింది. ఈ మెగా టోర్నీ ముంగిట ఆ జట్టు కెప్టెన్ జోస్ బట్లర్ గాయపడ్డాడు. అహ్మదాబాద్ వేదికగా టీమిండియాతో జరుగుతున్న మూడో వన్డేలో బట్లర్ కుడి చేతి భుజానికి గాయమైంది. భారత ఇన్నింగ్స్ సందర్భంగా బంతిని ఆపే క్రమంలో జోస్ గాయపడ్డాడు. దీంతో అతడు నొప్పితో విల్లవిల్లాడు. అయితే నొప్పి తీవ్రంగా ఉండడంతో బట్లర్ మైదానాన్ని వీడాడు. అతడు తిరిగి మైదానంలోకి రాలేదు. ఈ క్రమంలో ఇంగ్లండ్ స్టాండిన్ కెప్టెన్‌గా హ్యారీ బ్రూక్ వ్యవహరిస్తున్నాడు. అదేవిధంగా బట్లర్‌కు సబ్‌స్ట్యూట్‌గా రెహాన్ ఆహ్మద్ ఫీల్డ్‌లోకి వచ్చాడు. కాగా అద్భుతమైన ఫామ్‌లో ఉన్న బట్లర్ గాయపడటం నిజంగా ఇంగ్లండ్‌కు గట్టి ఎదురు దెబ్బ అనే చెప్పాలి. ఇప్పటికే యువ ఆటగాడు జాకబ్ బెతల్? గాయం కారణంగా ఛాంపియన్స్ ట్రోఫీలో ఆడేది అనుమానంగా మారగా.. తాజాగా బట్లర్ గాయం ఇంగ్లండ్ టీమ్ మెనెజ్‌మెంట్‌ను ఆందోళన కలిగిస్తోంది. అయితే బట్లర్ గాయం తీవ్రతపై ఇంగ్లండ్ క్రికెట్ ఇప్పటివరకు ఎటువంటి అప్‌డేట్ ఇవ్వలేదు. కాగా ఛాంపియన్స్ ట్రోఫీ సన్నహాకాల్లో భాగంగా భారత్‌తో మూడు వన్డేల సిరీస్‌లో ఇంగ్లండ్ తలపడుతున్న సంగతి తెలిసిందే. తొలి రెండు వన్డేల్లో ఇంగ్లండ్ ఘోర పరాభావం చవిచూసింది. ఈ క్రమంలో ఆహ్మదాబాద్ వేదికగా జరుగుతున్న మూడో వన్డేలోనైనా గెలిచి పరువు నిలబెట్టుకోవాలని ఇంగ్లీష్? జట్టు భావిస్తోంది. ఆఖరి మ్యాచ్‌లో కూడా భారత్ అదరగొడుతోంది. టాస్ ఓడి బ్యాటింగ్‌కు దిగిన భారత్ భారీ స్కోర్ దిశగా సాగుతోంది. 39 ఓవర్లు ముగిసే సరికి భారత్ 4 వికెట్ల నష్టానికి 260 పరుగులు చేసింది. భారత బ్యాటర్లలో ఓపెనర్ శుబ్‌మన్ గిల్ సెంచరీతో మెరిశాడు. 92 బంతుల్లో తన 7వ సెంచరీ మార్క్‌ను అందుకున్నాడు. ఓవరాల్‌గా 64 బంతులు ఎదుర్కొన్న గిల్?.. 14 ఫోర్లు, 3 సిక్సర్లతో 112 పరుగులు చేసి ఔటయ్యాడు. అతడితో పాటు శ్రేయస్ అయ్యర్(78), విరాట్ కోహ్లి(52) హాఫ్ సెంచరీలతో రాణించారు.


**ఛాంపియన్స్ ట్రోఫీ 2025 కోసం ఇంగ్లండ్ జట్టు:**
జోస్ బట్లర్ (కెప్టెన్), ఫిల్ సాల్ట్, మార్క్ వుడ్, సాకిబ్ మహమూద్, ఆదిల్ రషీద్, లియామ్ లివింగ్‌స్టోన్, జామీ స్మిత్, జామీ ఓవర్టన్, బెన్ డకెట్, బ్రైడన్ కార్స్, హ్యారీ బ్రూక్, జాకబ్ బెథెల్, గస్ అట్కిన్సన్, జోఫ్రా ఆర్చర్, జో రూట్



# తనకు రాజకీయాలతో పనిలేదు

నటుడు సాయిధరమ్ తేజ్ చిరంజీవి గురించి ఎలాంటి కామెంట్స్ చేశారు? రాజకీయాల్లోకి ఎంట్రీ పై సాయి ధరం ఎలాంటి వ్యాఖ్యలు చేశారు? చిరంజీవితో కలిసి ఎప్పుడు నటించబోతున్నారు? సంబరాల ఏటిగట్టు సినిమా గురించి సాయిధరమ్ తేజ్ ఎలాంటి వ్యాఖ్యలు చేశారో తెలుసా? ఆళ్లగడ్డ మండలం అహోబిలం లో శ్రీ లక్ష్మి నరసింహ స్వామిని సినీ హీరో సాయి ధరమ్ (దుర్గ) తేజ్ దర్శించుకున్నారు. లక్ష్మీ నరసింహ స్వామికి సాయి దుర్గ తేజ్ తో ప్రత్యేక పూజలు ఆలయ వేద పండితులు నిర్వహించారు. దర్శన అనంతరం స్వామివారి తీర్థ ప్రసాదాలు అర్చకులు సాయి ధరం తేజ్ కి అందజేశారు. అనంతరం సాయి ధరం తేజ్ మీడియాతో మాట్లాడుతూ లక్ష్మీ నరసింహ స్వామిని దర్శించుకోవడం చాలా ఆనందంగా ఉందన్నారు. తాను నటించబోయే సంబరాల ఏటిగట్టు సినిమా అప్డేట్స్ చెప్పుకొచ్చారు. యువత బైక్ పై వెళ్ళేటప్పుడు హెల్మెట్ తప్పకుండా ధరించాలని సూచించారు. తన పెద్ద మామయ్య మెగాస్టార్ చిరంజీవితో నటించాలని ఆసక్తిగా ఎదురుచూస్తున్నానని అన్నారు. రాజకీయాల గురించి ప్రస్తావిస్తూ తనకు రాజకీయాలతో పనిలేదని ప్రస్తుతానికి ఈ పూటకు భోజనం చేస్తే చాలు అనుకుంటానని, మాట్లాడినంత ఈజీ కాదు రాజకీయం చేయడం అని అన్నారు. తనకు దగ్గరుండి చూసుకున్న డిపార్ట్మెంట్ కు ఆలయ సిబ్బందికి స్వాగతించిన మెగా అభిమానులకు జనసేన నాయకులకు మెగా సుప్రీం హీరో సాయిధరమ్ తేజ్ ప్రత్యేకమైన ధన్యవాదాలు తెలిపారు.

## తెనాలి రామకృష్ణగా నాగచైతన్య?



శ్రీకృష్ణదేవరాయలుగా ఎన్టీఆర్ నటించినా, ఏఎన్ఆర్ తన నటనా నైపుణ్యంతో అదరగొట్టి ప్రేక్షకుల మన్ననలు అందుకున్నారు. తండేల్ తో బ్లాక్ బస్టర్ కొట్టిన నాగ చైతన్య త్వరలో తెనాలి రామకృష్ణగా అలరించబోతున్నట్లు తెలుస్తుంది. దివంగత అక్కినేని నాగేశ్వరరావు పోషించిన పాత్రల్లో తెనాలి రామకృష్ణ చాలా ముఖ్యమైనది. శ్రీకృష్ణదేవరాయలుగా ఎన్టీఆర్ నటించినా, ఏఎన్ఆర్ తన నటనా నైపుణ్యంతో అదరగొట్టి ప్రేక్షకుల మన్ననలు అందుకున్నారు. రామలింగడు ఎలా ఉంటాడో అనేది పుస్తకాల కంటే ఎక్కువగా ఏఎన్ఆర్ రూపంలోనే ప్రేక్షకుల మనసుల్లో ముద్రపడ్డాడు. అప్పటి నుంచి ఈ పాత్రను మరొకరు పూర్తి స్థాయిలో పోషించలేకపోయారు. ఇప్పుడు తెనాలి రామకృష్ణ కథ మరోసారి తెరపై రాబోతుందన్న వార్త సినీ అభిమానులను ఆశ్చర్యపరిచింది. తండేల్ సక్సెస్ మీట్‌లో దర్శకుడు చందూ మొండేటి మాట్లాడుతూ.. త్వరలో ఓ చారిత్రాత్మక చిత్రం తెరకెక్కించనున్నట్లు వెల్లడించారు. ఈ సినిమాకు సంబంధించిన స్క్రిప్ట్ వర్క్ ఇప్పటికే మొదలైందని, ఇప్పటి ప్రేక్షకులకు తెనాలి రామకృష్ణ కథను ఎలా చెప్పాలనే దానిపై ప్రత్యేకంగా పరిశోధన చేస్తున్నట్లు తెలిపారు. ఈ ప్రాజెక్ట్‌కు సంబంధించిన బ్యానర్, బడ్జెట్ వంటి వివరాలు ఇంకా వెల్లడించకపోయినా, నాగచైతన్య తెనాలి రామకృష్ణగా కనిపించనున్నాడా? అన్న ప్రశ్న ఫిల్మ్ ఇండస్ట్రీలో హాట్ టాపిక్ అయింది. నాగార్జునకు అన్నమయ్య, శ్రీరామదాసు, షిరిడి సాయి వంటి బయోపిక్‌లతో మంచి గుర్తింపు వచ్చినట్టు, నాగచైతన్యకు ఈ సినిమా కెరీర్‌లో ఓ క్లాసిక్‌గా మిగిలిపోతుందని అభిమానులు భావిస్తున్నారు. ఇప్పుడు తెనాలి రామకృష్ణ ప్రాజెక్ట్‌పై అధికారిక ప్రకటన కోసం ఫ్యాన్స్ ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు.

## విజయ్ దేవరకొండ 'వీడీ12'.. టైటిల్ అదిరిపోయింది



టాలీవుడ్ యంగ్ హీరో విజయ్ దేవరకొండ నటిస్తోన్న తాజా చిత్రం 'వీడీ 12'. ఈ సినిమాకు గౌతమ్ తిన్ననూరి దర్శకత్వం వహిస్తున్నారు. ఈ చిత్రాన్ని సితార ఎంటర్‌టైన్‌మెంట్స్ పతాకంపై సూర్యదేవర నాగవంశీ, సాయి సౌజన్య నిర్మిస్తున్నారు. తాజాగా ఈ మూవీ నుంచి అదిరిపోయే అప్‌డేట్ ఇచ్చారు మేకర్స్. వీడీ12 టైటిల్ రివీల్ చేయడంతో పాటు టీజర్ విడుదల చేశారు. అయితే ఈ సినిమా టీజర్‌కు యంగ్ టైగర్ జూనియర్ ఎన్టీఆర్ డబ్బింగ్ చెప్పారు. తాజాగా విడుదలైన టీజర్ రౌడీ హీరో ఫ్యాన్స్‌ను తెగ ఆకట్టుకుంటోంది. అయితే ఈ సినిమాకు కింగ్‌డమ్ అనే టైటిల్ ఖరారు చేశారు మేకర్స్. అలాగే వీడీ12 మూవీకి హిందీ టీజర్‌కు యానిమల్ హీరో రణ్‌బీర్ కపూర్ తన వాయిస్ అందించారు. తమిళంలో స్టార్ హీరో సూర్య వాయిస్‌తో టీజర్ విడుదల చేశారు మేకర్స్. మూడు భాషల్లో ముగ్గురు స్టార్ హీరోల వాయిస్‌తో టీజర్‌ను విడుదల చేయడం విశేషం. తాజాగా రిలీజైన టీజర్ చూస్తే ఫుల్ యాక్షన్ మూవీగానే తెరకెక్కించినట్లు తెలుస్తోంది. ఈ టీజర్‌లో విజయ్ దేవరకొండ లుక్ అభిమానులను విపరీతంగా ఆకట్టుకుంటోంది. ఇందులో విజయ్ యాక్షన్ సన్నివేశాలు, ఎమోషన్స్ ఆడియన్స్‌ను కట్టిపడేసేలా ఉన్నాయి. ఈ టీజర్‌తో కింగ్‌డమ్‌పై అభిమానుల్లో భారీగా అంచనాలు పెంచేసింది. జూనియర్ ఎన్టీఆర్ వాయిస్ అందించడం మరోస్థాయికి తీసుకెళ్లింది. ఈ టీజర్ ఎప్పుడెప్పుడు వస్తుందా అని దేశవ్యాప్తంగా ఎదురుచూసిన అభిమానులకు ఆ కోరిక నేటితో తీరింది. 'జెర్సీ' వంటి కల్ట్ క్లాసిక్ తర్వాత గౌతమ్ తిన్ననూరి దర్శకత్వంలో తెరకెక్కిస్తున్న ఈ సినిమా సూపర్ హిట్ కొట్టడం ఖాయంగా కనిపిస్తోంది. కాగా.. ఈ చిత్రానికి అనిరుధ్ రవిచందర్ సంగీతమందిస్తున్నారు. ఈ కింగ్‌డమ్ చిత్రాన్ని ఈ ఏడాది వేసవిలో మే 30న ప్రపంచవ్యాప్తంగా విడుదల చేయనున్నట్లు మేకర్స్ ప్రకటించారు.

## ప్రీరిలీజ్ ఈవెంట్‌లో కుప్పకూలిన డైరెక్టర్..ఏమైంది?





ప్రముఖ కొరియోగ్రాఫర్, దర్శకుడు అమ్మ రాజశేఖర్ దర్శకత్వం వహించిన తాజా చిత్రం 'తల'. ఈ మూవీ ప్రీరిలీజ్ ఈవెంట్ మంగళవారం సాయంత్రం హైదరాబాద్‌లో జరిగింది. అయితే ఈవెంట్‌కి వచ్చిన అమ్మ రాజశేఖర్ సడెన్‌గా కిందపడిపోవడంతో కాసేపటి వరకు అక్కడ టెన్షన్ వాతావరణం నెలకొంది. సడెన్ గా కింద పడిపోవడంతో డెరెక్టర్ అమ్మ రాజశేఖర్ ఏమయ్యిందని స్టేజిపై ఉన్నవారిలో ఆందోళన మొదలయ్యింది. కాసేపటికి ఆయన తిరిగి స్పృహలోకి వచ్చి, కాసేపు క్రింద అలాగే కూర్చుండిపోయారు. మంచి నీళ్లు తాగి కొద్ది సేపు రెస్ట్ తీసుకుని రిలీఫ్ అయ్యారు. హైబీపీ కారణంగానే అమ్మ రాజశేఖర్ కింద పడిపోయినట్లు తెలుస్తోంది. కాసేపటికే కోలుకొని స్టేజ్ మీదకు రావడంతో టీమ్ అంతా ఊపిరి పీల్చుకుంది. అనంతరం తల సినిమా గురించి మాట్లాడుతూ.. మూడు నాలుగు నెలలుగా స్ట్రెస్ గా ఉన్నాను. అయినా చాలా హ్యాపీగా ఉన్నాను. ఇది నాకు ఛాలెంజింగ్ మూవీ. లైఫ్ లో చాలా స్ట్రగుల్ చూశాను. ఆ టైమ్ లో అమ్మ రాజశేఖర్ కు ఏమైంది అన్ని ప్రశ్నించిన అందరికీ ఈ మూవీతో సమాధానం చెబుతాను. నాలాగే నా కొడుకు రాగిన్ రాజ్ ను కూడా ఆశీర్వదించాలి. హిట్ తరవాత అందరి గురించి మాట్లాడతాను. శ్రీనివాస్ గౌడ్ గారి చేసిన సపోర్ట్ లైఫ్ లాంగ్ మర్చిపోను. మీ లాంటి మంచి వారి కోసమైనా ఈ సినిమా హిట్ కావాలి. 14న విడుదలవుతోన్న తల చిత్రాన్ని మీరంతా చూసి సపోర్ట్ చేయాలని కోరుకుంటున్నాను.." అన్నారు.

హీరో రాగిన్ రాజ్ మాట్లాడుతూ.. "తల కథ మా నాన్న(అమ్మ రాజశేఖర్) నాకు రెండేళ్ల క్రితం చెప్పారు. ఆ కథ నుంచి మీ ముందు కొత్త యాక్టర్ గా పరిచయం అవుతున్నాను. నాకు మీ అందరి ఆశీర్వాదాలు కావాలి.ఈ సినిమా కోసం మేమంతా చాలా కష్టపడ్డాం. 14న ఈ చిత్రాన్ని అందరూ చూడండి. ఈ మూవీకి మా నాన్న స్ట్రాంగ్ పిల్లర్ గా ఉన్నారు. నేను కొత్తవాడిని అని అందరూ నాకు చాలా నేర్పించారు. యాక్షన్ సీక్వెన్స్ లలో చాలా దెబ్బలు తగిలాయి.ఈ కథ చూస్తే నా వయసు 18యేళ్లు. ఆ వయసు అబ్బాయి అమ్మ సెంటిమెంట్ తో ఏ లెవల్ కు వెళతాడు అనేది మెయిన్ ప్లాట్. దీంతో పాటు యాక్షన్, రొమాన్స్ అన్ని అంశాలూ ఉన్నాయి. అందరూ ఈ చిత్రాన్ని చూస్తే అమ్మ రాజశేఖర్ ఈజ్ బ్యాక్ అంటారు.." అన్నాడు.




## చీర, హై హిల్స్ వేసుకొని ఫైట్ చేశా

'ఆర్టిస్ట్ గా కొన్ని పాత్రలు చేయాలని ప్రతి నటుడికి ఉంటుంది. భామనే సత్యభామనే, మేడం, చిత్రం భళారే విచిత్రం, రెమో సినిమాలు చూసినప్పుడు ఆర్టిస్టుగా ఇలాంటి గెటప్ చేయాలని ఉండేది. అలాగే ఆడియన్స్ ఇప్పుడు కొత్త కథలని, థీమ్స్ ని కోరుకుంటున్నారు. ఇలాంటి సినిమాలురాక దాదాపుగా రెండు దశాబ్దాలు అవుతుంది. ఈ జనరేషన్ లో ఒక హీరో అమ్మాయి పాత్ర వేయడం గత 20 ఏళ్లుగా మనం చూడలేదు. ఆ లోటుని భర్తీ చేయాలని ఒక మంచి కథ రావడంతో 'లైలా' చేయడం జరిగింది' అని అన్నారు హీరో విశ్వక్ సేన్. ఆయన హీరోగా నటించిన తాజా చిత్రం 'లైలా'. ఈ చిత్రానికి రామ్ నారాయణ్ దర్శకత్వం వహించారు. షైన్ స్క్రీన్స్ బ్యానర్‌పై సాహు గారపాటి నిర్మించారు. ఆకాంక్ష శర్మ హీరోయిన్ గా నటిస్తోంది. ఫిబ్రవరి 14న ఈ చిత్రం రిలీజ్ కానుంది. ఈ నేపథ్యంలో తాజాగా విశ్వక్ మీడియాతో ముచ్చటించారు. ఆ విశేషాలు..

తొలిసారి ఈ సినిమా కోసం లేడీ గెటప్ వేశాడు. మెకప్‌కే దాదాపు రెండున్నర గంటల సమయం పట్టేది. మేకప్ ఆర్టిస్ట్ నిక్కీ ఎక్కడ కూడా కాంప్రమైజ్ కాలేదు.చాలా నేచురల్ గా వచ్చింది. లైలా క్యారెక్టర్ లో ఫైట్ కూడా చేశాను. చీర, హై హిల్స్ లో ఫైట్ ఎంత కష్టంగా ఉంటుందో మీరే ఊహించుకోండి. దాన్ని ఒక స్టైల్ లో చేసాము. ఆడియన్స్ చాలా ఎంజాయ్ చేస్తారు. లైలా పాత్రతో పాటు సోను మోడల్ క్యారెక్టర్ కూడా అందరికి నచ్చుతుంది. పబ్లిసిటీలో లైలా డామినేట్ చేస్తుంది. స్క్రీన్ మీద చూస్తున్నప్పుడు మాత్రం సోను క్యారెక్టర్ ని కూడా చాలా ఇష్టపడతారు. ఫస్ట్ హాఫ్ లో సోను మోడల్ లైఫ్ స్టైల్ ని తన క్యారెక్టర్ ని చాలా ఎంజాయ్ చేస్తారు. డైరెక్టర్ కథ చెప్పినంత సేపు విపరీతంగా ఎంజాయ్ చేశాను. ఇలాంటి నవ్వులు జనాలకి ఎందుకు ఇవ్వకూదని అనిపించింది. ఇప్పటివరకు చేసిన సినిమాలన్నీ చాలా సీరియస్ గానే వింటాను. కానీ ఈ కథ విన్నప్పుడు మాత్రం చాలా ఎంజాయ్ చేశాను. ఇది అడల్ట్ సినిమా కాదు. యూత్ ఫుల్ కంటెంట్‌తో తెరకెక్కించాం. అవుట్ అండ్ అవుట్ ఎంటర్ టైనర్. ఈ సినిమాకి లిరిక్స్ రాశాను.'మొహమాటం ఏమీ లేదు. నేను రాస్తాను. బాగుంటే పెట్టుకోండి 'అని డైరెక్టర్ తో చెప్పాను. ఆయనకిపెట్టడం జరిగింది. నాకు రాయడం ఇష్టం. లైలా గెటప్ లో నన్ను చూసి ఇంట్లో వాళ్లు చాలా ఎంజాయ్ చేశారు. నవ్వులు వెక్కిరింతలు అన్నీ జరిగాయి.

On behalf of PRINTER, PUBLISHER OWNED BY OBULASETTY RADHAKRISHNA DASS AND PRINTED AT HARI PRINTERS AND PUBLICATIONS, FLOT NO.51, NEAR B.V.SUBBAIAH SCHOOL ROAD, PERNAMITTA, SANTANUTALAPADU (MANDAL), PRAKASAM/ONGOLE (Dt), ANDHRA PRADESH, PIN: 523225. Mobile: 9494177939, RNI: APTEL 16448. e-mail: rkreport9@gmail.com. E-Paper: shanmukhavelugu.com